కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
శనివారం 28, మార్చి 2026 16 పేజీలు



# కమనీయం.. లోకాభిరాముని.. కల్యాణం

- వేములవాడ రాజన్న సన్నిధిలో వైభవంగా రాములోరి కళ్యాణం
- స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ కుమార్



2 లో..

**వేములవాడ, ప్రభాతవార్త:**
సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ సీతారామ కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీ సీతారామ చంద్ర స్వామి రామాలయం నందు వేద మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ ఆవరణలోని శివార్చన వేదిక వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూల మండపంలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. శ్రీ రామనవమి సందర్భంగా ఆలయంలో శ్రీ స్వామివారికి ఉదయం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ సీతారామ చంద్ర స్వామి వారికి పంచ ఉపనిషత్తుల ద్వారా రుద్రాభిషేకం గావించారు. ఉదయం 9:35 నిమిషాలకు ప్రారంభమైన కళ్యాణ వేడుకలు మధ్యాహ్నం 1గంట వరకు జరిగాయి.




నాలా కబ్జా చేసి నిర్మిస్తున్న దృశ్యం

16వ పేజీలో...

# సిరిసిల్ల సిగ్గుపడేలా.. నాలా కబ్జా

**కాలువపై 'కలర్' ఫుల్ మినీ బార్!**

**మున్సిపల్ సాక్షిగా 'జనతా' దందా.. నిబంధనలు మడతపెట్టి నిర్మాణం!**

**అధికారుల నిర్లక్ష్యం .. నాలాలో 'మందు' చుక్కలు!**

**వరదొస్తే పట్టణం మునగాల్సిందేనా? కబ్జాదారులకు మున్సిపల్ శాఖ రెడ్ కార్పెట్!**



వెనుక భాగంలో కనిపించని నాలా

సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త
రాజన్న సిరిసిల్ల జిల్లా

కేంద్రంలో భూ అక్రమార్కుల ఆగడాలు పరాకాష్టకు చేరాయి. సామాన్యుడు సెంటు భూమి ఆక్రమిస్తే జేసీబీలతో విరుచుకుపడే మున్సి పల్ యంత్రాంగం, బడా బాబులు ఏకంగా నాలాను (మురికి కాలువ )మింగేస్తుంటే 'గాఢ నిద్ర'లో మునిగిపోయింది. పట్టణ ప్రజల గొంతు కోస్తూ, భవిష్యత్తులో వరద ముప్పు పొంచి ఉందని తెలిసినా.. కాలువ స్థలంలో వెలుస్తున్న 'జనతా బార్' నిర్మాణాన్ని

2 లో..



# ఆర్ఎస్ఎస్ గీతాలను ఆలపించిన కేంద్ర సహాయ మంత్రి

**సంగీత స్వరాలు సమకూర్చిన వందేమాతరం శ్రీనివాస్**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాడిన ఆర్ఎస్ఎస్ గీతాల వీడియోలు శుక్రవారం విడుదల చేశారు. గళమెత్తి పాడాలి, మాతృమూర్తి పదాల ముందర అనే రెండు పాటల వీడియోలను కరీంనగర్ విడుదల చేశారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్



# ఆపరేషన్ క్రాక్ డౌన్

**కరీంనగర్ కేంద్రంగా సైబర్ నెట్వర్క్**

**13 మంది అరెస్ట్**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త
అమాయకులను నమ్మించి ప్రైవేట్ బ్యాంకులో ఖాతాలు తెరిపించి వాటి ద్వారా దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడేవారు ఆ ఖాతాల్లోకి డబ్బు మళ్లించి కోట్లు కొల్లగొట్టిన ఘటన కరీంనగర్ కమిషనర్ పోలీసులు బయటపెట్టారు. శుక్రవారం కమిషనరేట్ కేంద్రంలో సిపి గౌస్ ఆలం ఆపరేషన్ క్రాక్ డౌన్ వివరాలను




2వ పేజీలో...

## కమనీయం...
## లోకభిరాముని కళ్యాణం

మొదటి పేజీ తరువాయి..

ఉదయం 11గంటల 55 నిమిషాలకు అభిజిత్ లగ్నం సుముహూర్తమున శ్రీ స్వామివారి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ తరుపున చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ శేఖర్, కమిషనర్ సంపత్ కుమార్, బిజెపి తరుపున కేంద్ర మంత్రి బండి సంజయ్ పంపించిన పట్టు వస్త్రాలను సమర్పించారు. కళ్యాణం అనంతరం అర్చకులు పూర్ణాహుతి చేశారు. సాయంత్రం అంతరాలయంలో డోలోత్సవం, వసంతోత్సవం నిర్వహించారు. ఉగాది పర్వదినం నుంచి ప్రారంభమైన శ్రీ రామనవమి ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. హరిహర క్షేత్రంగా భాస్కర క్షేత్రంగా పిలువబడుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివుడికి, రామునికి సమానంగా పూజలు నిర్వహించడం అనాదిగా ఆనవాయితీగా వస్తోంది.

ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు లక్షలాది భక్తుల మధ్య వైభవంగా నిర్వహించారు. వేములవాడ రాజన్న సన్నిధిలో మహాశివరాత్రి జాతర తర్వాత అతి పెద్ద జాతరగా శ్రీ రామనవమి ఉత్సవాలు జరుగుతాయి. కన్యా దాతలుగా విజయ్ దంపతులు వ్యవహరించారు. స్వామివారి కళ్యాణ తంతు జరిగి అక్షింతలు పడగానే వెంటనే జోగినులు శివ పార్వతులు ఒకరికొకరు తలపై తలంబ్రాలు పోసుకొని శివున్ని పెళ్లి చేసుకున్నట్లుగా భావిస్తారు. జోగినులు పార్వతులు భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి.

స్వామివారి కళ్యాణానికి పట్టణ ప్రజలతోపాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని సదుపాయాలు కల్పించడంతో కళ్యాణం సాఫీగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ శేఖర్ కుమార్, బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ నాయకులు, ఆలయ ఈవో రమాదేవి, అధికారులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తా

### రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త

ధర్మపురి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం తనవంతుగా నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని పలు వీధుల్లోని ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్ తొలగింపు పనులు పూర్తి కాగా, నూతన లైన్ ఏర్పాటు కోసం మంత్రి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ హయాంలో పాలకులు ప్రజల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. ధర్మపురి నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి తనకు ఓట్లు వేయడంతో ఎమ్మెల్యేగా గెలుపొంది,మంత్రిని అయ్యానని అన్నారు. ధర్మపురి పట్టణంలో 11 కేవీ విద్యుత్ లైన్ తో ఇంతకాలం 110 కుటుంబాలు ఇబ్బందులు పడ్డారని, నూతన విద్యుత్ లైన్ ఏర్పాటుతో వారి సమస్యలు తొలగిపోతాయని పేర్కొన్నారు.అనంతరం విద్యుత్ షాక్ తో మరణించిన పశువుల యజమానులకు ప్రభుత్వ పక్షాన రూ.40 వేల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న,కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ శాఖల అధ్యక్షులు సంగనభట్ల దినేష్,చీపిరిశెట్టి రాజేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ గీతాలను ఆలపించిన కేంద్ర సహాయ మంత్రి

మొదటి పేజీ తరువాయి..



స్థాపించి శత వసంతాలు పూర్తయిన నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ గీతాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే సంకల్పంతో బండి సంజయ్ ఈ గీతాలను ఆలపించారు. బండి సంజయ్ చిన్నప్పటి నుండి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లో పనిచేశారు.జాతీయవాదం, హిందుత్వ సిద్ధాంతాలను పూర్తిగా పుణికి పుచ్చుకున్న సంజయ్ చిన్ననాటి నుండి పాడేవారు. పలు అంతర్గత సమావేశాల్లో, సభల్లో సంజయ్ దేశభక్తి గీతాలు పాడేవారు. ఈ నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ శతవసంతాలు పూర్తయిన సందర్భంగా ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను సామాన్య ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని సన్నిహితుల సూచించడంతో బండి సంజయ్ ఈ గీతాలను విడుదల చేశారు.

గురువారం ఈ వీడియోలకు సంబంధించి ప్రోమో విడుదలైన కొన్ని గంటల్లో సోషల్ మీడియాలో హల్ చల్ చేశాయి. శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా కరీంనగర్ లోని మహాశక్తి ఆలయంలో వేలాది మంది భక్తులు, చిన్నారుల సమక్షంలో బండి సంజయ్ ఈ గీతాల వీడియోలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి రచయిత ఆకుల నాగేశ్వర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం..

### అభిజిత్ లగ్నంలో ఒక్కటైన ఆదిదంపతులు...

మహాదేవపూర్, మార్చి 27, ప్రభాతవార్త



లోకకళ్యాణార్థం శ్రీరామ నవమి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా అంబరాన్నంటాయి. భక్తుల జయజయధ్వానాలు, వేద మంత్రోచ్చారణల మధ్య సీతారాముల పరిణయ ఘట్టం కన్నులపండువగా సాగింది.అభిజిత్ లగ్నంలో కళ్యాణ మహోత్సవం శ్రీరామనవమి పురస్కరించుకుని కాళేశ్వరం రామాలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సరిగ్గా మిథున లగ్నయుక్త అభిజిత్ ముహూర్తాన అర్చకులు సీతారాముల కళ్యాణాన్ని అత్యంత శాస్త్రోక్తంగా జరిపించారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది.భక్తిపారవశ్యంలో భక్తులుఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

### కళ్యాణ మహోత్సవంలో లీనమైన భక్తజనం....

రామనామ స్మరణతో పులకించిపోయారు. ఆలయ కమిటీ వారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.పట్టువస్త్రాల సమర్పణ వేడుకలో భాగంగా ఈఓ మరియు సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సీతారాముల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులకు చలివేంద్రాలు, మజ్జిగ సౌకర్యం కల్పించారు. కార్యక్రమంలో కాళేశ్వరం ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, వార్డు సభ్యులు, కాళేశ్వరం గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ క్రాక్ డౌన్

### కరీంనగర్ కేంద్రంగా సైబర్ నెట్వర్క్

### 13 మంది అరెస్ట్




కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

అమాయకులను నమ్మించి ప్రైవేట్ బ్యాంకులో ఖాతాలు తెరిపించి వాటి ద్వారా దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడేవారు ఆ ఖాతాల్లోకి డబ్బు మళ్లించి కోట్లు కొల్లగొట్టిన ఘటన కరీంనగర్ కమిషనర్ పోలీసులు బయటపెట్టారు. శుక్రవారం కమిషనరేట్ కేంద్రంలో సిపి గౌస్ ఆలం ఆపరేషన్ క్రాక్ డౌన్ వివరాలను వెల్లడించారు.

సైబర్ నేరాలకు వినియోగించే మ్యూల్ ఖాతాలు కరీంనగర్ జిల్లా కేంద్రంగా నడుస్తున్నాయని గుర్తించిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు దీనిలో భాగంగా ఆర్బిఎల్ బ్యాంక్ (రత్నాకర్ బ్యాంక్ లిమిటెడ్) సిబ్బంది కొంతమంది ఏజెంట్లను పెట్టి సామాన్యులకు డబ్బు ఆశ చూపి ఖాతాలు తెరిపించి వాటిని నేరస్తులకు అప్పగించినట్లు గుర్తించారు. మ్యూల్ ఖాతాలను సృష్టించి వాటిని పర్యవేక్షించడం, అకౌంట్లో ఉన్నవారికి సైబర్ నేరస్తులు వారి అకౌంట్ వినియోగించుకున్నందుకు ఇచ్చే డబ్బు పర్యవేక్షించేందుకు ఏజెంట్లు, మధ్యవర్తులు, ఖాతాదారులు అంటూ ఒక పద్ధతి ప్రకారం నేరాలకు పాల్పడినట్లు గుర్తించారు.

మ్యూల్ ఖాతాల ద్వారా 12 కోట్ల 25 లక్షల 31 వేలు లావాదేవీలు జరగగా ఆర్బిఎల్ బ్యాంక్ మ్యూల్ ఖాతాల ద్వారా దేశవ్యాప్తంగా 138 కోట్లు లావాదేవీలు జరిపినట్లు గుర్తించారు. ఈ నేరానికి సంబంధించి 13 మందిని అరెస్టు చేసినట్లు సిపి వెల్లడించడంతోపాటు మీడియా ముందు హాజరపరిచారు. నిందితుల్లో బిల్ బ్యాంక్ మేనేజర్ భువనగిరి కళ్యాణ్ (52), ఆయేషా బేగం (30), తో పాటు బండారి సాయిరాం (30), హనుమాన్ల రంజిత్ (36), అలిగేటి మల్లేశం (37), భోగ రాకేష్ (35), బండి ప్రణయ్ (25), విభూది రామ్ కుమార్ (37), నాతర్ల శ్రీనివాస్ (39), కర్రి రాజు (35), కల్లెడ మహేందర్ కొండ నరహరి (37), ( కల్లెడ రాజేష్ (27) లు ఉన్నారు. వీరిపై నమోదైన ఎనిమిది కేసుల్లో కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించనున్నట్లు కరీంనగర్ సిపి గౌస్ ఆలం తెలిపారు.

# కల్యాణం..కమనీయం

వైభవంగా మామిడిపల్లిలో రాములోరి కల్యాణం

రామనామస్మరణతో మార్మోగిన రాములగుట్ట

40వేలకు పైగా తరలివచ్చి భక్తులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం అయిన మామిడిపల్లి శ్రీసీతారామస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. దీంతో రాములగుట్ట రామనామస్మరణతో మార్మోగింది. అలయ అధికారులు స్వామివారి కల్యాణ మండపాన్ని పచ్చని తోరణాలు, రంగురంగుల పూలతో ముస్తాబు చేశారు. అనంతరం స్వామివారి వైపు అర్చకులు, అమ్మవారి వైపు అధికారులు, ప్రజాప్రతినిధులు ఉండి ఎదుర్కోలు ఘట్టాన్ని అపూర్వంగా నిర్వహించారు. అధికారులు పట్టు వస్త్రాలు తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. యాజ్ఞచార్యులు మరింగంటి రామగోపాల చార్యులు, అర్చకులు రంగనాయకుల శ్రీనివాస్, తిరునహరి కృష్ణ, లక్ష్మణ్ శ్రీ సీతారామస్వామి ఉత్సవవిగ్రహాలను నూతన పట్టు వస్త్రాలతో అలంకరించారు. పల్లకిలో స్వామివారి విగ్రహాలను ఉంచి మంగళవాయిద్యాలు, శ్రీరామంజనేయ దీక్షపరులు, భక్తుల భజన సంకీర్తనలతో ముస్తాబు చేసిన వేదికపైకి తీసుకువెళ్లారు. అనంతరం పునర్వసు నక్షత్రన కర్కాటక లగ్న సుముర్తమున స్వామివారు అమ్మవారి మెడలో మంగళ్యధారణ చేశారు. ఈ కల్యాణ క్రతువును వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన 30వేల మంది భక్తులు వీక్షించారు. అనంతరం వెంట తెచ్చుకున్న ఒడి బియ్యం, కట్నాకానుకలను స్వామివారికి సమర్పించారు. కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయ అధికారులు స్వామివారి కల్యాణానికి వచ్చిన భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంతో పాటుగా అన్నదానం నిర్వహించారు. గ్రామస్తులు, శ్రీరామంజనేయ సేవాసమితి సభ్యులు అన్నదాన సేవలో పాల్గొన్నారు.

### హాజరైన ప్రముఖులు

స్వామివారి కల్యాణ తంతుకు పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో పాటు పలువురు ప్రముఖులు కల్యాణాన్ని తిలకించారు. ప్రభుత్వ విప్, వేములవాడ





ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బిగేతే, తహసీల్దార్ వరలక్ష్మి, చందుర్తి సర్కిల్ సీఐ వేంకటేశ్వర్లు, సర్పంచ్ పన్నాల లకార్మెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు పాషా, మల్యాల దేవయ్య, కల్యాణానికి హాజరై స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. ఇక్కడ సూపరిండెంట్ వేంకటప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ దేవయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లారెడ్డి, శ్రీరామంజనేయ భక్తులు తదితరులు ఉన్నారు.

### రమణీయం.. కమనీయం

### మల్కాపేట శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం

మండలంలోని మల్కాపేట శ్రీసీతారామ స్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కొబ్బరిఆకులతో పచ్చని పందిరి వేయించి తీరొక్క పూలతో అత్యంత సుందరంగా వేదికను అలరించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణాల మధ్య చూడముచ్చటగా అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణ తంతును జరిపించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి వందలాదిమంది భక్తులు ఆలయం వద్దకు చేరుకోగానే ఆలయమంతా శ్రీరామజపంతో మార్మోగింది. ఈ కళ్యాణ వేడుకకు ఆలయ వ్యవస్థాపకులు, మాజీ మంత్రివర్యులు చల్మెడ ఆనంద రావు, వారి కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు , సునీల దంపతులు హాజరయ్యారు. కళ్యాణ వేడుకలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ న్యాలకొండ అరుణా రాఘవరెడ్డి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సర్పంచ్‌లు దేవరాజు, కుంటెల్లి నాగరాజు, మాజీ సర్పంచ్ ఆరె లత మహేందర్, నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు, హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

మండలంలోని ధర్మారం, నాగారం, నిమ్మపల్లి, వట్టిమల్ల, కోనరావుపేటతో పాటు పలు గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వమించారు. ఈసందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించి అన్నదానాలు చేశారు.

# మండలంలో ఘనంగా సీతారాముల కళ్యాణం



**చందుర్తి మార్చి 27: ప్రభాతవార్త** చందుర్తి మండల కేంద్రంతో పాటు మల్యాల, లింగంపేట, మర్రిగడ్డ కట్ట లింగంపేట, జోగాపూర్ తదితర గ్రామాల్లో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. చందుర్తి లో హనుమాన్, మహాలక్ష్మి ఆలయాల తో పాటు పూజారి పవన్ కుమార్ ఇంట్లో శ్రీరామనవమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో, పూజారి ఇంట్లో మూడు ప్రాంతాల్లో వేర్వేరుగా శ్రీ సీతారాముల స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక వేదికపై పెట్టి వేద మంత్రొచ్చనల మధ్య కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా అర్చకులు పవన్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులి సత్యం, హనుమాన్ సేవ సమితి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. పెద్ద ఎత్తున హనుమాన్ భక్తులు పాల్గొన్నారు. సనుగులలో శుక్రవారం రాత్రి హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సర్పంచి బొడిగే లావణ్య అనిల్ ఆయా గ్రామాల సర్పంచులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ సీతరాముల ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

### విప్,ఎమ్మెల్యే విజయరామరావు

**ఓదెల,ప్రభాతవార్త:** ఓదెల మండలంలోని గుంపుల, పోత్కపల్లి గ్రామాల్లో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని గుంపుల శ్రీ రామభద్ర ఆలయంలో, పలు రామాలయల్లో సీతారాముల వారి కళ్యాణ వేడుకల్లో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ముందుగా ఆలయం ఆలయాలకు వచ్చిన ప్రభుత్వ విప్ విజయ రమణారావును పలు ఆలయల కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ను ఘనంగా సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ముందుగా గుంపుల గ్రామంలోని ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన కామన్ , ప్రహరీగోడను ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ శ్రీ సీతారామస్వామి వారి ఆశీస్సులతో పెద్దపల్లి జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని సమృద్ధి వర్షాలు పడి పాడిపంటలతో రైతులు సంతోషంగా సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నాను ఈ కార్యక్రమంలో మూల ప్రేంసాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అంబాల సారమ్మ కొమురయ్య, మాజీ సర్పంచ్ డాక్టర్ డి రాజన్న, నాయకులు ప్రకాష్ రావు, మున్నీరు కంకణాల భాస్కర్ రెడ్డి, ఉపసర్పంచ్ రెడ్డి రజనీ కాంత్ , వంగ శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## గొర్రెల మంద పై కుక్కల దాడి

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామంలో శుక్రవారం ఉదయం రేగుల రాజయ్య కు చెందిన గొర్రెల మందపై కుక్కలు దాడి చేసి కొరకడం వలన గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. అలాగే కొన్ని గొర్రెలను గాయపర్చినట్లు, రాజయ్య కు 50 వేల రూపాయలు నష్టం జరిగిందని తెలిపాడు. అదేవిధంగా గ్రామంలో కొద్దిరోజులుగా పశువుల వెంటపడి కొరకడం వలన పశువులు చనిపోవడం జరుగుతుంది. గ్రామంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా గ్రామపంచాయతీ తరఫున కుక్కల బెడతా లేకుండా చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## వృద్ధురాలు మృతి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన ఇను గాల మదనమ్మ శుక్రవారం మరణిం చింది వివరములు ఎలా ఉన్నాయి గ్రామానికి చెందిన మదనమ్మకు నలు గురు కుమారులు ఉండగా అందరూ మరణించారు మనస్థాపానికి గురైన మదనమ్మ గురువారం రాత్రి ఇంటి నుండి వెదలి గ్రామంలో ఉన్న నీలకంఠ చెరువులో శివమై తేలింది కుటుంబీకుల ఫిర్యాదు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై వెంకటేష్ తెలిపారు.

## శ్రీరామనవమి సంబరాలతో మర్రిపల్లి మార్మోగింది

వేములవాడరూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ పుణ్యకార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దివ్య కళ్యాణాన్ని దర్శించుకుని ఆశీర్వాదాలు పొం దారు. వేదమంత్రాల నడుమ పూజారులు శాస్త్రోక్తంగా కళ్యాణ క్రతువును నిర్వహించగా, ఆలయ ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. భక్తి గీతాలు, మంగళహారతులు, వాయిద్యాల నాదంతో కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. మహిళలు, యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొని వేడుకలకు సహకరించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇల్లందుల లాస్య ప్రణీత్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సుఖశాంతి, ఐకమత్యం, ఐశ్వర్యం కోసం ఈ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ గాధలో సీసీ కెమెరాలు ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం మండలం శ్రీగాధ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను నా స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేముల విజయలక్ష్మి, సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు, కొత్తపల్లి సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్, నాయకులు బాలరాజు లతోపాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# కనుల పండుగ గా శ్రీ రామ నవమి వేడుకలు



**కోరుట్ల, ప్రభాతవార్త :**

పట్టణంలోని శ్రీ సీతారామ ఆలయంలో శ్రీరామనవమి జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని మూలవిరాట్లకు ప్రత్యేక పూజలు అభిషేకార్చులు చేపట్టారు. శ్రీ సీతారామచంద్రుల తిరుక్కళ్యాణ మహోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు శివ కుమార్ సారధ్యం లోక కల్యాణార్థమై అవతరించిన శ్రీరామ తిరునక్షత్రం, అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తం ఉదయం 11:45 లకు వేదబ్రహ్మోత్తములచే వేదమంత్రోచ్చరణాలతో వివాహం జరిపించారు. పట్టణంలోని శ్రీ సాయిబాబా ఆలయం శ్రీ వెంకటేశ్వర ఆలయం శ్రీ అష్టలక్షి ్మ దేవాలయం తో పాటు పట్టణంలోని పలు దేవాలయాల్లో శ్రీరామ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు ఆయా ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శ్రీ సీతారామ ఆలయంలో నిర్వహించిన లడ్డూ వేలంలో న్యాయవాది తోట ఆంజనేయులు రూ.5వేల 516లకు దక్కించుకుని, స్వామి వారి కృపకు పాత్రలయ్యారు. అయిలాపూర్ గ్రామం శ్రీ వారి కళా సమితి (ఎస్ వి కే) మ్యూజిక్ స్టూడియో ఆధ్వర్యంలో గాన గంధర్వుడు డా. రాజోజు భూమేశ్వర్ సారధ్యంలో రాములోరి కళ్యాణం కొరకు ప్రత్యేకంగా వారి గీతాలపనతో, వారి బృంద సభ్యులతో సంగీత విభావరి తో భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ భజనలో వనపర్తి రాజశేఖర్, కైరంకొండ కిషన్, కటుకం ప్రభు, కొక్కుల మురళి, ఇల్లెందుల లక్షీ ్మ నర్సయ్య, గాయని ప్రహ్లాద అరుణ లు రాములవారి కల్యాణానికి భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామాలయ అధ్యక్షులు వనతడుపుల మురళి, ఉపాధ్యక్షులు పాయికారి రవీందర్, ప్రధాన కార్యదర్శి అడువాల ప్రభాకర్, సహాయ కార్యదర్శి చిద్రాల రాము, కోశాధికారి గడ్డం రాజేంద్ర ప్రసాద్, సాంస్కృతిక కార్యదర్శి కటుకం సునీల్, కార్యవర్గ సభ్యులు, శ్రీరామ నవమి సేవాదళ్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, జిల్లా పోలీస్ అధికారులు, భక్తులు, హనుమాన్ భక్తులు, మాలధారణ స్వాములు, పలు ఆలయాల నిర్వాహకులు భక్తులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## శ్రీ సీతారాముల కల్యాణం

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండలం లోని కొండాపూర్ గ్రామంలో కొండపై స్వయంభుగా వెలసిన శ్రీ సీతారామస్వామి భక్తులకు కొంగుబంగారమై కోరిన కోరికలను నెరవేర్చే స్వామిగా విరాజిల్లుతున్న శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణం చైత్ర శుక్ల నవమి శుక్రవారం రోజు అంగరంగ వైభవంగా కనుల విందుగా కమనీయంగా రమనీయంగా గ్రామ సర్పంచ్ సంజన శ్రీనివాస్ స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు, పుస్తె మట్టలను సమర్పించి స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొనగా మంగోలి తేజ శర్మ వేద మంత్రోచ్ఛరణలతో స్వామివారి కల్యాణం వైభవంగా జరిగింది. మండల కేంద్రం లోని ఆలయంలో స్వామి వారికీ సర్పంచ్ మకిలి దాసు పట్టు వస్త్రాలు సమర్పించారు. కాచారం లో సర్పంచ్ హైమవతి సురేష్ విలయతబాద్ లో సర్పంచ్ లింబాద్రి ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు.కొండాపూర్ కళ్యాణ మహోత్సవంలో ప్రత్యేక అతిధులుగా మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి హారిక దంపతులు పాల్గొని స్వామివారికి కానుకలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి,సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు గుగ్గిళ్ల రమేష్ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, బిజెపి పార్టీ జిల్లా నాయకులు క్యాతం దశరథ్ రెడ్డి ఉపసర్పంచ్ లు అనుమల్ల లక్షి ్మ, తోపారపు అర్జున్ మాజీ సర్పంచ్ అభిలాష్, దేశావేణి కృష్ణ లు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**భీమారం, ప్రభాతవార్త:**



లోక కళ్యాణార్థం త్రేతాయుగంలో రాముడు నడిచిన బాట, సీతమ్మ చూపిన పతివ్రత ధర్మం నేటికీ ఆదర్శనీయం. అదే ఆధ్యాత్మిక భావనతో భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలోని హనుమాన్ ఆలయ ప్రాంగణం భక్తి ముక్తిదాయకమైన వేదికగా మారింది. చైత్ర శుక్ల నవమి శుక్రవారం పురస్కరించుకుని శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ మహోత్సవం కనులవిందుగా, రమణీయంగా నిర్వహించబడింది.

**వేద మంత్రాల సాక్షి గా… కమనీయ ఘట్టం**

ఉదయం నుండే ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అర్చక స్వాముల వేద మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి కళ్యాణ ఘట్టం అత్యంత వైభవంగా సాగింది. గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి, సీతారాముల అపురూప కలయికను తిలకించి పులకించిపోయారు. గ్రామం మొత్తం 'జై శ్రీరామ్' నామస్మరణతో మారుమోగింది.

**ప్రత్యేక ఆకర్షణగా దాతల రాక**

ఈ వేడుకలో ప్రత్యేకంగా హైదరాబాద్ నుండి తరలివచ్చిన గ్రామస్తులు, దంపతులు చెన్నమనేని శ్రీనివాస్ రావు లత ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తమ సొంత ఊరిపై ఉన్న మమకారంతో, స్వామివారిపై ఉన్న భక్తితో విచ్చేసిన ఈ దంపతులు కళ్యాణంలో పాల్గొని, స్వామివారికి కట్న కానుకలను సమర్పించుకున్నారు. దూరాన ఉన్నా తమ మూలాలను మరవకుండా గ్రామ ఉత్సవాల్లో పాల్గొనడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కళ్యాణ మహోత్సవం అనంతరం నిర్వహించిన హోమం శాంతియుత వాతావరణంలో ముగిసింది. ఆ తర్వాత ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో గ్రామస్తులంతా కులమతాలకు అతీతంగా పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తితో పాటు సేవా దృక్పథం ఉట్టిపడేలా ఈ కార్యక్రమం సాగింది.

**పాల్గొన్న ప్రముఖులు**

ఈ ఆధ్యాత్మిక సంబరంలో గ్రామ సర్పంచ్ దుంపల నివేదిత మనోజ్ రెడ్డి, మాజీ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఉపసర్పంచ్ తేలు రాజేందర్, ఆలయ కమిటీ సభ్యులు దాసరి పరందాం, జంగవేమి కిష్టయ్య, జంబికుంత రమేష్, ఏనుగంటి హరీష్, హనుమాన్ దీక్ష స్వాములు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## రాములోరి కళ్యాణ మండపంలో రామకోటి పుస్తకాల పంపిణీ

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణంలోని సీతారాముల ఆలయంలో నిర్వహిస్తున్న సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలలో భాగంగా రామకోటి పుస్తకాలను పంపిణీ చేశారు ఈ మేరకు రామకోటి నిర్వాహకులు శ్రీ హనుమాన్ భజన మండలి సభ్యులు చీకట్లో లచ్చయ్య ఎస్ వి జె సి విద్యాసంస్థల డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ చేతుల మీదుగా రామకోటి పుస్తకాలను పంపిణీ చేశారు ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన సంభోజి పద్మ సంబోజి శ్రీలక్షి ్మ లు 10 పుస్తకాలను తీసుకున్నారు అనంతరం ఆలయంలో 100 వరకు పుస్తకాలను పంపిణీ చేశారు నిర్వాహకులు చీకట్ల లచ్చయ్య మాట్లాడుతూ రామకోటి రాసేందుకు భక్తుల నుండి విశేష ప్రజాదరణ లభిస్తుందని అన్నారు ఇప్పటివరకు 1600 కు పైగా రామకోటి పుస్తకాలను భక్తులకు అందజేశానని తెలిపారు

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**బయ్యారం,ప్రభాత వార్త,మార్చి 27.**

బయ్యారం మండలంలో రైతులకు ఊరటనిచ్చే విధంగా కస్తూరి నగరం,రామచంద్రాపురం గ్రామాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో నేరుగా కొనుగోళ్లు నిర్వహించడం వల్ల మధ్యవర్తుల దోపిడీ తగ్గుతుందని తెలిపారు. ప్రస్తుతం మొక్కజొన్నకు క్వింటాల్‌కు రూ.2400 మద్దతు ధరను ప్రకటించినట్లు తెలిపారు.రైతులు తమ పంటలను నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించుకోవాలని సూచించారు.రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు.అనంతరం జగత్రావుపేట సర్పంచ్ మెహన్ జీ తండ్రి ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.కస్తూరి నగరం రామాలయంలో శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్నారు.ఎమ్మెల్యే వెంట మార్కెట్ చైర్మన్ బానోత్ రాంబాబు,సొసైటి మాజీ చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి,వ్యవసాయ అధికారి కే. రాజు,సర్పంచులు భుక్యా రవి,సర్పంచ్ గుగులోత్ వనిత మంగిలాల్,లింగ్యా నాయక్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు

### బాధితురాలికి తక్షణ న్యాయం కోసం మేడిపల్లి పోలీసుల చర్య

**భీమారం / మేడిపల్లి, ప్రభాతవార్త :**



ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ కావాలనే లక్ష ్యంతో తెలంగాణ పోలీస్ శాఖ ప్రవేశపెట్టిన "ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ " విధానం మేడిపల్లి మండలంలో సమర్ధ వంతంగా అమలవుతోంది. ఎస్ఐ ఎం. శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ విధానం ద్వారా బాధితులకు వెంటనే సహాయం అందించడం జరిగింది. మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామానికి చెందిన ఆలకుంట కవిత (30)కు వర్ధన్నపేటకు చెందిన తిరుపతి అనే వ్యక్తితో కొన్ని సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇటీవల కూలి పనుల నిమిత్తం భార్యాభర్తలు పోరుమళ్ళ గ్రామంలో నివసిస్తున్నారు. ఇటీవల కొన్ని రోజులుగా భార్య ఫోన్‌లో మాట్లాడుతున్న విషయంపై అనుమానం పెంచుకున్న భర్త తరచూ గొడవలు పడుతున్నాడు. ఈ క్రమంలో మార్చి 26 రాత్రి, భార్య తన తల్లి ఇంటి వద్ద ఉన్న సమయంలో ఇద్దరి మధ్య వివాదం తీవ్రరూపం దాల్చింది. ఆగ్రహంతో తిరుపతి ఆమెపై దాడి చేయడంతో మెడ, కుడిచేతిపై గాయాలు అయ్యాయి. గాయపడిన కవితను కుటుంబ సభ్యులు వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. సమాచారం అందుకున్న మేడిపల్లి ఎస్సై ఎం. శ్రీధర్ రెడ్డి ఆసుపత్రికి చేరుకుని బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసి అక్కడికక్కడే "ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్ " నమోదు చేశారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



### -జిల్లా కలెక్టర్ కె.హరిత

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 27, ప్రభాతవార్త:**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లోని శ్రీ కోదండ రామాలయంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవానికి హాజరై శ్రీరాముని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీరాముడు ఆదర్శవంతమైన జీవితాన్ని ఆచరించి చూపారని, ప్రతి ఒక్కరూ శ్రీరాముడి స్ఫూర్తితో పెద్దలపట్ల గౌరవం కలిగి ఉండాలని, పని పట్ల ఏకాగ్రత ఉండాలని తెలిపారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఆలయాన్ని వైభవంగా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఉదయం నుండి వేద పండితుల వేదమంత్రోచ్ఛరణలతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. బ్రహ్మణవాడలోని కేశవనాథ ఆలయం నుంచి జన్కాపూర్ లోని శ్రీకోదండ రామాలయం వరకు ఉత్సవ విగ్రహాలతో శోభయాత్ర నిర్వహించారు. ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవలక్ష్మి కుమారుడు కోవసాయినాథ్‌హరిక దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మెంగ్రె ఆకాష్, వైస్ చైర్మన్ అహ్మద్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ, డి సి సి ప్రతినిధి సుగుణక్క, కౌన్సిలర్లు వెంకన్న, భారతి, వినోద్, నాయకులు అరిగెల నాగేశ్వర్రావు, ఖండ్రే విశాల్, బాలేశ్వర్ గౌడ్, గాదవేణి మల్లేష్, ఆలయ కమిటీ ప్రతినిధి సత్యనారయణ, కమిటీ సభ్యులు ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని జీవితం అందరికీ ఆచరణీయం

రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద

శ్రీరాముడు ఆచరించిన జీవితం మన అందరికీ ఆదర్శనీయమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని మందమర్రి మండలం పాలచెట్టు ప్రాంతంలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర మంత్రి సతీమణి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహసిల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు లతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలకు సేవలు అందిస్తామని తెలిపారు. శ్రీరాముడు నీతి, నిజాయితీ ఆచరించి ఆదర్శనీయంగా నిలిచారని, ఆధ్యాత్మిక మార్గం ద్వారా మనశాంతి కలుగుతుందని తెలిపారు.శ్రీరాముని ఆశయాలను అందరం అనుసరించాలని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో ప్రజల సౌకర్యార్థం సి సి రహదారులు, మురుగు కాలువ వ్యవస్థను అభివృద్ధి చేసి ప్రజలకు వేసవిలో త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం జరుగుతుందని, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక మనిషి జీవన విధానాన్ని శ్రీరాముడు ఆచరించి చూపారని, నీతి, నిజాయితీ కలిగి ఉండాలని తెలిపారు. శ్రీరాముడు ఆచరించిన జీవన విధానం అందరికీ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. శ్రీరాముడి స్ఫూర్తితో జిల్లా, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మార్మోగిన రామనామ స్మరణ

## వైభవంగా సీతారాముల కళ్యాణ వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త:





ముత్తారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా జరిగాయి. శుక్రవారం ముత్తారం మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన ఈ వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తరించారు. మండలంలోని ఓడేడు, అడవి శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి, సీతంపల్లి, కేశనపల్లి, పారుపల్లి, పోతారం, లక్కారం గ్రామాల్లోని రామాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ముఖ్యంగా మచ్చుపేట గ్రామంలోని చారిత్రక బహుగుళ్ల దేవాలయంలో సీతారాముల కల్యాణాన్ని రంగరంగ వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆలయాలను విద్యుత్ దీపాలు, పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. కల్యాణ ఘట్టం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. రామనామ స్మరణతో ముత్తారం మండలమంతా ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. లోక కల్యాణం కోసం జరిగిన ఈ వేడుకల్లో గ్రామ ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు భక్తిపారవశ్యంతో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ప్రతి గ్రామంలోనూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీలు పకడ్బందీ ఏర్పాట్లు చేశాయి.

# భక్తి పారవశంలో జూలపల్లి

శాస్త్రోక్తంగా లోక కళ్యాణం

పట్టు వస్త్రాలు, తలంబ్రాల సమర్పణ

భక్తుల భారీ రాక  అన్నదాన కార్యక్రమం

ప్రజాప్రతినిధుల సమక్షంలో సీతారాముల కళ్యాణం

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరాగా, ప్రధాన అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మోతతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ కళ్యాణ ఘట్టాన్ని భక్తులు తన్మయత్వంతో తిలకించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో భాగంగా లోక శ్రీనివాస్ రెడ్డి, వైదేహి దంపతులు స్వామివారికి పుస్తె, మట్టెలు, పట్టు వస్త్రాలు, తలంబ్రాలను భక్తిపూర్వకంగా సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా "జై శ్రీరామ్" నినాదాలతో మారుమోగిపోగా, భక్తులు భక్తి పరవశంలో మునిగిపోయారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎంతో సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించి సేవలందించారు. ఈ వేడుకలో గ్రామ సర్పంచ్ పాతకుల అనూష, ఉప సర్పంచ్ కొప్పుల మహేష్‌లతో పాటు గొట్టేముక్కల సురేష్ రెడ్డి, అమరగాని ప్రదీప్ కుమార్, కొమ్మ ఐలయ్య, మల్లెత్తుల అంజి, రఘువీర్ సింగ్, కొంజర్ల వెంకటయ్య, లోక జలపతి రెడ్డి, లోక లింగారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. గ్రామస్తులందరి సహకారంతో ఈ కళ్యాణ వేడుక జూలపల్లిలో అత్యంత వైభవంగా ముగిసింది.





## బిట్టుపల్లి గ్రామంలో హనుమాన్ భక్తుల శోభాయాత్ర

మంథని రూరల్ ప్రభాతవార్త:



శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని బిట్టుపల్లి గ్రామంలో హనుమాన్ భక్తులు ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని భక్తి సందడి వెల్లివిరిసింది. ఉదయం నుంచి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం శ్రీరాముడు, సీతమ్మ, లక్ష్మణుడి విగ్రహాలను అందంగా అలంకరించి గ్రామ వీధుల గుండా శోభాయాత్రగా తీసుకెళ్లారు. ఈ శోభాయాత్రలో హనుమాన్ భక్తులు, యువకులు కాషాయ జెండాలు పట్టుకొని భజనలు చేస్తూ "జై శ్రీరామ్" నినాదాలతో గ్రామాన్ని మార్మోగించారు. రామనామ స్మరణతో భక్తి భావాన్ని వ్యక్తం చేశారు. మహిళలు హారతులు ఇస్తూ భక్తి భావాన్ని చాటుకున్నారు కార్యక్రమం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ మాట్లాడుతూ గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు సమిష్టిగా పాల్గొని వేడుకను విజయవంతం చేశారని తెలిపారు. శ్రీ రామ నవమి వంటి పర్వదినాలు గ్రామంలో ఐక్యత, ఆధ్యాత్మికత పెంపొందిస్తాయని, గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు.

## అక్రమ కేసులు ఎత్తివేయాలని హిందూ సంఘాల డిమాండ్

బీర్‌పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలో గత శుక్రవారం రోజు రెండు గ్రామాల మధ్య జరిగిన భూ వివాదం కు సంబంధించి హిందూ సంఘాల యువకుల పై పెట్టిన కేసులు ఎత్తివేయాలని పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. 20 వ తేదీన బీర్పూర్ గ్రామంలో రెండు గ్రామాల మధ్య నెలకొన్న భూవివాదం లో ఇతర మతస్తులు బీర్ పూర్ శివారులో ప్రార్ధనకు సంబంధించిన నిర్మాణాలు చేపట్టి ప్రార్ధనలు చేస్తున్నారని అందుకు సంబంధించి నిరసన తెలుపగా,ఆ విషయం లో హిందూ సంగత పైన యువకుల పైన పోలీసులు అక్రమ కేసులు పెట్టినారని ఆ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని ప్రాంత సంపర్క సభ్యులు వేముల సంతోష్, జగిత్యాల జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పాత రమేష్, బీజేపీ మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య, జెలందర్, మిట్టపల్లి శ్రీనివాస్, ఉయ్యాల స్వామి, సత్యం మరియు హిందూ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్,అబ్బాపూర్ గ్రామాల్లో శుక్రవారం శ్రీ హనుమాన్ దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాలు నడుమ ఉత్సవ మూర్తులకు కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ సీతారాములను ప్రత్యేకంగా అలంకరించి కళ్యాణ ఘట్టాన్ని భక్తులు కన్నుల పండువగా తిలకించారు.ఆలయ ప్రాంగణం అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని భక్తులు భక్తి పరవశంలో మునిగిపోయారు.జై శ్రీరామ్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్,ఉప సర్పంచ్ జె కె యాదవ్,మాజీ సర్పంచ్ గొట్టేముక్కల రజిని రవీందర్ రెడ్డి, బొజ్జ శ్రీనివాస్,అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు,ఆలయ కమిటీ సభ్యులు,పాలకవర్గం,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జైశెట్టి రమణయ్య మరణం పట్ల సంతాపం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** మాజీ సీఎం కేసీఆర్ కుచదువు చెప్పిన గురువు, జగిత్యాలకు చెందిన ప్రముఖ చరిత్రకారుడు, రిటైర్డ్ లెక్చరర్ డా. జైశెట్టి రమణయ్య మరణం పట్ల, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత, కె.చంద్రశేఖర రావు సంతాపం ప్రకటించారుఈ సందర్భంగా తనకు గురువుగా, అత్యంత ఆత్మీయుడైన రమణయ్య గారితో తనకున్న అనుబంధాన్ని కెసిఆర్ స్మరించుకున్నారు.రమణయ్య సిద్దిపేటలో లెక్చరర్ గా పనిచేస్తున్న సమయంలో, తను ఇంటర్మీడియట్ విద్యార్థిగా తన దగ్గర విద్యనభ్యసించిన సందర్భాన్ని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు.వారి మరణంతో శొకతప్త హృదయయులైన కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.రమణయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.కాగా1971 లో సిద్దిపేటలో జూనియర్.,డిగ్రీ కాలేజీలో హిస్టరీ లెక్చరర్ గా డా. జైశెట్టి రమణయ్య పని చేశారు.

# కమనీయం..శ్రీ సీతారాముల కళ్యాణం

### సీతారాముల కల్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే సంజయ్.

మెట్‌పల్లి,ప్రభాతవార్త:







శ్రీరామ నవమి సందర్భంగా మెటుపల్లి పట్టణంతో పాటు డివిజన్ పరిధిలో శుక్రవారం కమణీయంగా శ్రీ సీతారాముల కళ్యాణం వేద పండితుల మంత్రోచ్చారన మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు.పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ కార్యక్రమంలో భాగంగా.. ఖాదీ హనుమాన్ ఆలయం నుండి శ్రీసీతారాముల ఉత్సవ విగ్రహాలను ఎదుర్కోలుగా ఎస్ఆర్ఎస్పి క్యాంపులోని రామాలయం వరకు తీసుకువచ్చి,శ్రీ కోదండ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.కల్యాణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ దీప్తి దంపతులు,మాజీ ఎమ్మెల్యే ,ఖాదీ బోర్డు చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజనమ్మ దంపతులు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, ఎస్సారెస్పీ అధికారి శ్రీనివాస్ చారి దంపతులు కళ్యాణ కార్య క్రమంలో పాల్గొనగా.. కమిటీ సభ్యులు, హనుమాన్ దీక్ష స్వాములు, పట్టణ గ్రామీణ ప్రజలు కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణ వైభోగం వీక్షించారు.అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో పట్టణ ప్రముఖులు,ఆలయ కమిటీ సభ్యులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మండలంలో...**మండలంలోని ఆత్మకూర్, మేడిపల్లి,వేంపేట గ్రామాల్లో శ్రీ రామనవమి సందర్భంగా శుక్రవారం ఆయా ఆలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్వామి వారి పుస్తె మట్టెలు ఎదురుకోలు,కల్యాణ మండపంలో స్వామి వారి కల్యాణ కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు. అనంతరం హోమం, పుణ్యాహవచనం,తీర్థ ప్రసాద వితరణతో కార్యక్రమం ముగించారు.ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణం విశిష్టతను వేద పండితులు వివరించారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల రాజార్నా,ఉప సర్పంచ్ కసాడి తిరుపతి, ఆలయ కమిటీ అధ్యక్షుడు చెలిమెల రవి,ఉపాధ్యక్షులు చుక్క సాగర్,క్యాషియర్ మొండి భూమేష్,విడిసి చైర్మన్ పుర్రె రమేష్, హనుమాన్ దీక్షా గురుస్వామి దుద్దుల తిరుపతి,ఆలయ అర్చకులు మునుగోటి రవి శర్మ,కృష్ణ శర్మ,నాయకులు తుమ్మల రాజారెడ్డి,చౌటుపల్లి అంజయ్య, లక్కం మహిపాల్,విడిసి సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యం తాగి డ్రైవ్ చేస్తే..

### జైలు జరిమానా తప్పదు

### క్షః ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్



**ఎన్టీపీసీ, ప్రభాతవార్త:** ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్‌పై పోలీసులు కఠిన చర్యలు అమలు చేస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని గుర్తించి ముందుగా పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించి, అనంతరం గౌరవ న్యాయస్థానంలో హాజరుపరుస్తున్నారు.గోదావరిఖని ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ వెంకట సచిన్ రెడ్డి ఆదేశాల మేరకు, డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి ..10,000 జరిమానాతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించే విధంగా ప్రత్యేక శిక్షలు విధిస్తున్నారు.శిక్షలో భాగంగా దోషులు పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేయడం, ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంచడం, ట్రాఫిక్ సిగ్నల్‌ల వద్ద ప్లకార్డులు పట్టుకుని మద్యం సేవించి వాహనాలు నడిపితే కలిగే ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.కోర్టు ఆదేశాల మేరకు ఇప్పటికే రహదారులపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.మరోసారి డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠినంగా జైలుకు పంపిస్తామని న్యాయస్థానం స్పష్టం చేసింది.ఈ సందర్భంగా ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రాణాలకు ముప్పని, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు.

## రామచంద్ర పట్టాభిషేకం కోసం ఎదురుచూపులు వాళ్ళ హరీష్ రెడ్డి

గోదావరిఖని ,ప్రభాతవార్త:

శ్రీరామ నవమి సందర్భంగా రామగుండం నియోజకవర్గంలో భక్తులకు ఉపశమనం కలిగించేలా ఉచిత మజ్జిగ, చలివేంద్ర కేంద్రాలను ప్రారంభించినట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి తెలిపారు. వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం పలు ప్రాంతాల్లో భక్తుల ఆదరణ పొందింది. ఎనిమిదవ కాలనీ, గోదావరిఖని కోదండ రామాలయం, గంగానగర్ చంద్రశేఖర్ నగర్, ఐబీ కాలనీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాల్లో భక్తులకు మజ్జిగ, అన్నప్రసాదం పంపిణీ చేశారు. సీతారామ కళ్యాణోత్సవానికి భారీగా తరలివచ్చే భక్తులకు దాహార్తి తీర్చడమే లక్ష్యంగా ఈ సేవలు అందిస్తున్నట్లు హరీష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో ప్రజలు మార్పు కోసం



ఎదురుచూస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన రావాలని ఆకాంక్షించారు. కార్యకర్తలు వానరసేనలా కృషి చేసి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అలాగే రైతులకు లాభసాటి వ్యవసాయం కలగాలని, ప్రజల కోరికలు నెరవేరాలని సీతారామాంజనేయ స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ముస్లిం సోదరులు కూడా పెద్ద ఎత్తున పాల్గొనడం గంగాజమున తహజీబ్‌కు నిదర్శనమని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యురాలు తస్నీం బాను, జాహిద్ పాషా, అక్బర్, అబ్దుల్ కదీర్, తహసీన్, మొయిన్ రాజ్ మహమ్మద్, పొలాడి శ్రీనివాస్ రావు, వంశీ కృష్ణ, కొండా సురేష్, బొబ్బిలి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## 2 రోజుల బాబుకు ప్లేట్లెట్స్ దానం చేసిన శాశ్వత రక్తదాత ఉదయ్ కుమార్

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:



2 రోజుల బాబుకు ప్లేట్లెట్స్ దానం చేసిన శాశ్వత రక్తదాత ఉదయ్ కుమార్ కరీంనగర్ పట్టణంలోని ప్రతిమ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బెల్లంపల్లి పట్టణానికి చెందిన అంజలి అను మహిళకు శుక్రవారం అత్యవసరంగా 7 నెలలకె డెలివరీ చెయ్యగా పుట్టిన బాబుకు అత్యవసర చికిత్స నిమిత్తం బి పాజిటివ్ ప్లేట్లెట్స్ ఎక్కించాలని డాక్టర్ చెప్పడంతో పేషెంట్ వాళ్ళది వేరే ఊరు కావడం వలన కరీంనగర్ లో వాళ్లకు ఎవరు డోనర్స్ దొరకక బాధపడుతూ ఉండగా అదే సమయంలో ఒపెన్ హార్ట్ సర్జరీ పేషెంట్ కు రక్తం ఇప్పించడానికి మెట్పల్లి నుండి కరీంనగర్ 82 కి మీ లోని యం జి ఆర్ బ్లడ్ బ్యాంక్ కి డోనర్స్ ని తీసుకొని వెళ్లగా ఈ పేషెంట్ గురించి సమాచారం తెలుసుకొని నేను ఎనుగందుల ఉదయ్ కుమార్ మెట్పల్లి ప్లేట్లెట్స్ ఇవ్వడం జరిగింది. కుటుంబ సభ్యులు హాస్పిటల్స్ సిబ్బంది ఉదయ్కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉదయ్ కుమార్ శ్రీ రామనవమి సందర్భంగా ఆ బాబు తొందరగా కోలుకోవాలని ఆ సీతరాములవారిని కోరుకుంటున్నానని అన్నారు.

## కురుమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కురుమ సోదరుల సాంప్రదాయాల పండుగలపై,ఇటీవల బీరప్ప స్వామి పండుగలో జరిగిన కేసు దృష్టిలో ఉంచుకుని అసెంబ్లీ సమావేశంలో ముఖ్యమంత్రి దృష్టికి, మంత్రివర్గ దృష్టికి రాష్ట్ర తెలంగాణ ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లిన సందర్భంగా కేసును ఉపసహరించుకోవాలని ముఖ్యమంత్రిని కోరిన విషయమై కురుమ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం కురుమ సంఘం అధ్యక్షులు కోరే రమేష్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సంజయ్ కురుమ సాంప్రదాయాలపై అవగాహనతో అసెంబ్లీలో మాట్లాడి అందరి మనోభావాలు అర్థం చేసుకునేలా,ప్రతి ఒక్క కుల సంప్రదాయ పండుగలకు ఆటంకం కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో అన్ని వర్గాలకు తెలియజేసినట్టు, అలాగే మా కురుమ సంప్రదాయ పండుగ జరిగిన సంఘటనను ఉపసంహరించుకోవాలని ప్రభ్నుత్వ దృష్టికి తీసుకెళ్లి అసెంబ్లీలో మాట్లాడినందుకు ఆయనకు కురుమ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు కోరే రమేష్,రాష్ట్ర నాయకులు కోట రమేష్, కోట కోటమహేష్,కోట సురేష్,కోట కుమార్,కోరే భూమయ్య,కోరే జైపాల్,గడ్డం మల్లేష్,కోట నరసింహులు,కోట ప్రసాద్,కోరే నరేష్,సిరా గంగారం, కురుమ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో శ్రీ సీతారామ స్వామి బ్రహ్మోత్సవాలు

### రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబైన ఆలయం

### శ్రీరామనవమితో మొదలుకొని తొమ్మిది రోజులపాటు బ్రహ్మోత్సవాలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

కాకతీయుల కాలంలో నిర్మించి ఈ ప్రాంతంలో ప్రాచుర్యం పొందిన గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుండి మొదలయ్యాయి. శ్రీరామనవమి జరిగే స్వామివారి కళ్యాణ మహోత్సవంతో మొదలై తొమ్మిది రోజులపాటు వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. మండల కేంద్రంలో కేంద్ర బిందువుగా ఉన్న శ్రీ సీతారామస్వామి ఆలయం కాకతీయ సామ్రాజ్య కాలంలో కాకతీయ రాజుల చివరి రాజు ప్రతాపరుద్రుడు నిర్మించినట్లు ప్రతీతి. కొంతకాలానికి నిజాం నవాబుల పరిపాలనలో కాకతీయ సామ్రాజ్యమును కొన్ని సంస్థానములుగా విభజించినారు. ఆ సంస్థానములలో లింగన్నపేట సంస్థానం ఒకటి. అప్పట్లో లింగన్నపేట సంస్థానంలో వెంకట్రావు దేశాయి పరిపాలకుడిగా ఉండి, లింగన్నపేటలోని వెంకటేశ్వర స్వామి ఆలయం, మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి ఆలయాన్ని అభివృద్ధి పరిచినట్లుగా చెబుతారు. ఆలయంలో నిత్యం జరిగే పూజ నీటి కోసం ఆలయ సమీపంలో వెంకటాద్రి చెరువును నిర్మించినట్లుగా పూర్వికులు చెబుతుంటారు. శ్రీ సీతారామస్వామి ఆలయము క్రీ శ. 1333 సంవత్సరంలో నిర్మించినట్లుగా ఆలయంలోని గంటపై చెక్కబడిన తెలుగు అంకెల ఆధారంగా తెలుస్తుంది. ఆ కాలంలో నిర్మించబడిన ఆలయంలో మూల విగ్రహాల ప్రతిష్టకు ముందు "నందదీపం" ప్రతిష్టించారు. నంద దీప ప్రతిష్ట అనంతరం మూల విగ్రహాల ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్టలు జరిగాయి. నంద దీప ప్రతిష్టకు ఎంతో చరిత్ర ఉంది. నంద దీపము ప్రతిష్టించిన మొదలుకొని నేటి వరకు వెలుగుతుండడం మూలంగా గ్రామ ప్రజలకు ధన, ధాన్యం సమృద్ధిగా ఉండి గ్రామంలోని ప్రజలు ఆయురారోగ్య, ఐశ్వర్యాలతో విలసిల్లుతున్నారని గ్రామ ప్రజలు ప్రగాఢ విశ్వాసంగా నమ్ముతారు.

**మూల విగ్రహ విశిష్టత:**

ఆలయంలోని మూల విగ్రహాలు భద్రాచల రామాలయంలో ఉండే విధంగా ఉంటాయని ప్రతీతి. నల్లరాతి విగ్రహమూర్తుల మకరతోరణం దశావతారములతో చెక్కబడింది. విగ్రహములు నునుపుగాను నల్లని రాయితో అతి సుందరంగానూ ఆభరణాలతో సహా సుందరంగా కనిపిస్తాయి. ఆలయంలోని విగ్రహములు పట్టాభిషేక ఘట్టంలో మాదిరిగా కుడి ప్రక్కన లక్ష్మణ స్వామి, ఎడమ ప్రక్కన సీతాదేవి సమేతంగా కూర్చొని సమస్త ప్రజలకు అభయ హస్తం అందిస్తూ దర్శనమిస్తారు. పంచలోహములతో చెక్కబడిన ఉత్సవమూర్తులు ప్రతి ఏటా జరిగే బ్రహ్మోత్సవాల్లో ఊరేగింపు



నిర్వహిస్తారు.

**కళ్యాణ మండపం:**

గర్భగుడి ముందు కళ్యాణ మండపం 16 స్తంభాలతో చతురస్రాకారంలో సుందరంగా రాతితో నిర్మించబడింది. ప్రతి ఏటా భద్రాచలంలో జరిగే విధంగా అదే సమయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం ఈ మంటపంలో జరుగుతుంది. ఇంతటి పెద్ద కళ్యాణ మండపం ఈ ప్రాంతంలో ఎక్కడ కానరాదు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమితో మొదలై బ్రహ్మోత్సవాలు తొమ్మిది రోజుల పాటు నిర్వహిస్తారు. స్వామివారు నిత్యం వివిధ వాహనంలపై పురవీధుల గుండా ఊరేగింపబడుతారు. ఆలయంలోని స్వామి వారి బ్రహ్మోత్సవాలను పల్లకి సేవ, నిత్యసేవ, గరుడ సేవ, ఐదంతస్తుల రథం లో ఊరేగింపు జరుగుతాయి. బ్రహ్మోత్సవాలలో స్వామివారు అశ్వ, శేష, గజ, హనుమా, సూర్యప్రభ, చంద్రప్రభ, గరుడ వాహనంపై ఊరేగింపు జరుగుతుంది.

**తొమ్మిది రోజుల బ్రహ్మోత్సవాలు:**

తొమ్మిది రోజుల బ్రహ్మోత్సవాల మొదటిరోజు స్వామివారి సుప్రభాత సేవ, దేవత ఆహ్వానం, ధ్వజారోహణం, ఎదురుకోలు సేవ మొదలుకొని మొదటిరోజు స్వామివారు అశ్వ వాహనంపై పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తారు. రెండవ రోజు స్వామివారు అశ్వ వాహనంపై, మూడవరోజు గజవాహనంపై, నాలుగవ రోజు సూర్య ప్రభ వాహనంపై, ఐదవ రోజు చంద్రప్రభ వాహనంపై, ఆరవ రోజు శేష వాహనంపై, ఏడవ రోజు హనుమత్ సహిత పొన్నచెట్టు సేవపై, 9వ రోజు గరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు నిర్వహిస్తారు. ఆ మరుసటి తెల్లవారుజామున స్వామివారిని ఐదంతస్తుల రథంపై పురవీధుల గుండా ఊరేగింపు జరుపుతారు. అనంతరం సప్తవరణాలు. ఏకాంత సేవతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. తొమ్మిది రోజులు జరిగే బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని ఆలయ పరిసరాల్లో పలు దుకాణాలు వెలిసి జాతర సందడి నెలకొంది. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని రామోజీ పేటతో పాటు ఆయా గ్రామాల్లో శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహోత్సవం శుక్రవారం వైభవోపేతంగా జరిగింది. వేద బ్రాహ్మణులచే ఆయా రామాలయ ఆవరణలోని కళ్యాణ మండపంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా సాగింది. భద్రాచలం లో జరిగే విధంగా పండితుల మంత్రోత్సవాలతో శ్రీ సీతారాముల కళ్యాణం జరిగింది. రామనామ స్మరణతో పెద్ద ఎత్తున భక్తులు,మహిళలు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి మంగళ హారతులు, కట్న కానుకలు, తళంబ్రాలు సమర్పించారు. అనంతరం భక్తులు అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా విజయ్

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:** మండల కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడుగా బిగుళ్ల విజయ్ ను శుక్రవారం నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు నియామక పత్రాన్ని అందజేశామన్నారు. కందికట్కూర్ గ్రామానికి చెందిన బిగుళ్ల విజయ్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి పదవిని కట్టబెట్టామని తెలిపారు. మరింత భాద్యతగా పని చేస్తానని విజయ్ తెలియజేస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



## జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరతలేదు

### కలెక్టర్ గరిమ అగ్రవాల్



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:** జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా జిల్లాలో సిలిండర్ల నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దని, వదంతులు నమ్మవద్దని సూచించారు. గృహ వినియోగదారులు తొందరపడి గ్యాస్ బుక్ చేసుకోవద్దని తెలిపారు.తమ అవసరాలకు అనుగుణంగా గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. గ్యాస్ సిలిండర్ పక్కదారి పట్టినా బ్లాక్ దందా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా విషయమై జిల్లాలో కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్‌కు సంబంధించిన సమస్యలు ఎదురైతే వినియోగదారులు 80084 29738 ఫోన్ నంబర్‌కు సంప్రదించి తమ ఫిర్యాదులను తెలియ జేయవచ్చని పేర్కొన్నారు.ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా, పంపిణీకి సంబంధించిన సమస్యలను పర్యవేక్షించడంతోపాటు వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరించి, పరిష్కరించే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**ముస్తాబాద్ మంగళగడ్డ వీరాంజనేయ స్వామి ఆలయచైర్మన్ బండారి సత్తయ్య ఆధ్వర్యములో సీతారాముల కళ్యాణం అంగరంగా వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి ఆయా గ్రామాల నుండి విచ్చేసిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. మండలంలోని ఆయా గ్రామాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.



# సిరిసిల్ల వార్త



## కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం

**సిరిసిల్లఅర్బన్, ప్రభాత వార్త:**



సిరిసిల్లలోని నెహ్రూ నగర్ శ్రీ సీతారామాంజనేయ దేవస్థానంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. లోక కల్యాణం కోసం వేద పండితులు మొదటగా హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకను చూసేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల నడుమ సాగిన ఈ కల్యాణంలో తాటిపాముల దామోదర్ విజయ దంపతులు సీతమ్మ వారి తరఫున, అడేపు శ్రీహరి భాగ్య దంపతులు శ్రీరాముడి తరఫున పాల్గొని కన్యా దానం తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కల్యాణం అనంతరం వేలాది మంది భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం వేళ స్వామివారి రథోత్సవం పురవీధుల్లో శోభాయమానంగా సాగగా, భక్తులు దారిపొడవునా కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పునీతులయ్యారు.

## కమనీయం.. రమణీయం.. రాములోరి కళ్యాణం!!

### కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న పెద్ద ఎత్తున భక్తులు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** కమనీయం రమణీయం శ్రీ సీతారామస్వామి



కళ్యాణ మహోత్సవం శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో వైభవోపేతంగా జరిగింది. వేద బ్రాహ్మణుల మంత్రోత్సవాలతో మండల కేంద్రంలోని రామాలయం ఆవరణలోని కళ్యాణ మండపంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా సాగింది. భద్రాచలం లో జరిగే విధంగా పండితుల మంత్రోత్సవాలతో శ్రీ సీతారాముల కళ్యాణం జరిగింది. కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం దంపతులతో పాటు నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు లు పాల్గొన్నారు. రామనామ స్మరణతో పెద్ద ఎత్తున భక్తులు మహిళలు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి మంగళ హారతులు కట్న కానుకలు సమర్పించారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆయా గ్రామాల్లోని పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో కళ్యాణం మహోత్సవాన్ని తిలకించి స్వామివారికి కట్న కానుకలు తలంబ్రాలు సమర్పించారు. అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు.

## డ్రైనేజీ మరమ్మత్తులు

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**

గ్రామ సమస్యల్ని పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకున్న సర్పంచ్ బైతి దుర్గమ్మ అభివృద్ధిలో గ్రామాన్ని ముందుకు తీసుకు వెళ్తాననే సంకల్పముతో, నాగుల శ్రీనివాస్ ఇంటి వద్ద ఉన్న డ్రైనేజీ నీరు రోడ్లపైకి వస్తుండగా సర్పంచ్ వెంటనే స్పందించి గురువారం 6 సిమెంట్ పైపులను వేసి డ్రైనేజీ సమస్యను పరిష్కారం చేశారు. ఈసమస్యను పరిష్కరించిన సర్పంచ్,పాలక వర్గానికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



# వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని వివిధ గ్రామాలలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ ఆవరణ నుంచి సర్పంచ్ జీవన్ రెడ్డి సునీత దంపతులు గ్రామ ప్రజలతో కలిసి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకెళ్లి దేవాలయంలో స్వామివారికి సమర్పించారు. ఈ వేడుకలకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరై పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు మధు చక్రధర్ శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన ఈ దివ్య కళ్యాణం భక్తులకు కన్నుల పండుగగా నిలిచింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు. అనంతరం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సందీప్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్, ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు, పట్టణ అధ్యక్షుడు వినోద్ రెడ్డి, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీరామ నామంతో మార్మోగిన బీర్ పూర్ మండలం

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ వేడుకలు

బీర్‌పూర్ ప్రభాత వార్త:

.జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో వెలసిన ఆంజనేయస్వామి దేవాలయాలు, రామాలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. లోక కళ్యాణం కోసం సీతారాముల కు జరిపిన కళ్యాణ మహోత్సవాన్ని కళ్ళారా వీక్షించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కనుల పండుగ గా కళ్యాణ మహోత్సవం మండలంలోని ప్రతి గ్రామంలో ఆలయాలను విద్యుత్ దీపాలు, పూల మాలలతో, కాషాయ జెండాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేకువజాము నుండే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించిన అర్చకులు, అనంతరం సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ వేడుకను చూసి భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తుల కోసం భారీగా అన్న ప్రసాద కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ కమిటీ సభ్యులు, దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ అన్నదానంలో వేలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పలుచోట్ల భక్తులకు మజ్జిగ, చల్లని నీటిని కూడా పంపిణీ చేశారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.




భక్తుల జయజయధ్వానాలతో బీర్ పూర్ మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి వీధి రామనామ స్మరణతో మారుమోగింది. మండలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం కొల్వాయి గ్రామంలో శ్రీ సీతారాముల కల్యాణ వేడుకతో జాతర కార్యక్రమాలు ప్రారంభమైనాయి. ఐదు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల అనంతరం శ్రీ సీతారాముల జాతర అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలోని తాళ్ళ ధర్మారం గ్రామంలో సీతారాముల కళ్యాణ ర్థం ప్రకృతి పద్ధతిలో ప్రకృతి మాత ప్రసాదించిన కొబ్బరి ఆకులతో పెళ్లి పందిరి వేయించి చూడముచ్చటగా అలంకరించి కళ్యాణం నిర్వహించారు. అదేవిధంగా తుంగూరు గ్రామంలో అన్న ప్రసాద కార్యక్రమంలో ప్లాస్టిక్కు నిషేధించాలని అన్న ప్రసాదానికి వచ్చే భక్తులకు పేపర్ ప్లేట్లకు బదులుగా స్టీల్ ప్లేట్లు స్టీల్ గ్లాసులు ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం స్థల వివాదాన్ని పరిష్కరించాలి

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు వంజరిపల్లి గ్రామస్తుల వినతి

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ వంజరిపల్లి గ్రామ శివారులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి సంబంధించి నెలకొన్న స్థల సరిహద్దు సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గ్రామ నాయకులు, ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ శివారులో కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు స్థల సేకరణ విషయంలో సరిహద్దు వివాదం నెలకొందని, దీనివల్ల రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. గ్రామాల మధ్య ఉన్న



సరిహద్దు వివాదాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వంజరిపల్లి గ్రామ సర్పంచ్ గంగమల్లయ్య, మాజీ ఎంపిటిసి కుదుకల లక్ష్మణ్ , గ్రామ ప్రముఖులు, రైతులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## సకాలంలో పాత బకాయి పన్నులు చెల్లించాలి

రాయికల్ ప్రభాతవార్త:



జగిత్యాల మరియు రాయికల్ మున్సిపల్ పాత బకాయి ఆస్తి పన్ను వసూళ్లపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీశుక్రవారం రోజున జగిత్యాల పట్టణ కేంద్రంలో మరియు రాయికల్ పట్టణంలో మున్సిపల్ లలో పాత పెండింగ్ బిల్లులు ఆస్తి పన్ను వసూళ్లపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల్ మరియు రాయికల్ పట్టణంలో ఆస్తి పన్ను వసూళ్ల పురోగతిని సమగ్రంగా పరిశీలించి, వసూళ్లను ఈనెల మార్చి 31వ తేదీ లోపు మరింత వేగవంతం చేయాలని మున్సిపల్ సంబంధిత అధికారులకు సూచించారు. పాత పన్ను బకాయిలు ఉన్న యజమానులకు వెంటనే నోటీసులు జారీ చేసి, మార్చి 31లోపు వసూలు చేయాలని ఆదేశించారు. పన్నులు చెల్లించని వారికి నోటీసులు ఇవ్వాలని అయినా పన్నులు చెల్లించనట్లయితే నల్ల కనెక్షన్ తొలగించాలని స్పష్టం చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జిల్లాలోని అన్ని మున్సిపల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ మౌలిక సదుపాయాలు, పన్నుల వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణలో మున్సిపల్ ఆస్తి పన్నులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అందువల్ల పట్టణ ప్రజలు తమ ఆస్తి పన్నులను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన, రాయికల్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు, జగిత్యాల తహసిల్దార్ రామ్మోహన్, రెవెన్యూ సిబ్బంది. మున్సిపల్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ దంపతులు

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం గోపాలరావుపేట గ్రామ శివ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ దంపతులు, తిప్పన్నపేట గ్రామ సర్పంచ్ దావ జల తిరుపతి దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ సీతారాముల చల్లని దీవెనలతో ప్రజలంతా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కల్యాణ మహోత్సవంలో గ్రామస్తులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రామ నవమి వేడుకలు

## -పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని ప్రసిద్ధ మార్కండేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో జగిత్యాల మున్సిపాలిటీ పాలక వర్గం తరపున మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ తలంబ్రాలు మరియు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ శ్రీరామ నవమి పర్వదినం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రజలు భక్తి



శ్రద్ధలతో పాల్గొని ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పట్టణ ప్రజల సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి కాంక్షించారు తదుపరి చైర్ పర్సన్ విద్యానగర్ రామాలయం, విజయపురి హనుమాన్ ఆలయం, హనుమాన్ వాడ హనుమాన్ ఆలయం మరియు ధరూర్ క్యాంప్ రామాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో వార్డు కౌన్సిలర్లు, ఆలయ కార్యవర్గం, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు భక్తులు పాల్గొన్నారు.




## తిమ్మాపూర్ మండల వ్యాప్తంగా ఘనంగా శ్రీ సీతారాముని కళ్యాణం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. తిమ్మాపూర్, అలుగునూర్ ,ఎల్ఎండి కాలనీ, రామకృష్ణ కాలనీ,రేణికుంట, పర్లపల్లి, మొగిలిపాలెం, పొలంపల్లి, మల్లాపూర్,మన్నెంపల్లి, మక్తపల్లి, వచ్చునూర్, కొత్తపల్లి గ్రామాల్లో రాములోరి కల్యాణం ఘనంగా నిర్వహించారు. పలు!!ఆలయాలను విద్యుత్ కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ .. సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రుని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. ఆలయ అర్చకులు సమక్షంలో .. భాజాభజంత్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల




కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. సీతారాముల వారికి పట్టువస్త్రాలు ఆలయ కమిటీ తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు సమర్పించారు. ఈ వేడుకలను తిలకించేందుకు!! భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కళ్యాణం అనంతరం అన్న ప్రసాదం!! ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు, ఆలయ కమిటీ అధ్యక్షులు ,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**శ్రీరామ నామస్మరణంతో మార్మోగిన ఆలయాలు భక్తులతో కిటకిటలు.. పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి.**

**మానకొండూర్,ప్రభాతవార్త:**

మండలంలోని వివిధ గ్రామాలలో దేవాలయాలలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా శుక్రవారం జరిగింది. మండలంలోని వెల్ది, లక్ష్మీ ్మపూర్, ఊటూరు, పచ్చునూర్, అన్నారం, మానకొండూర్, గట్టుదుద్దనపల్లి, కొండపలకల, గంగిపల్లి, మానకొండూర్, లలితాపూర్, చెంజర్ల గ్రామాలలోని దేవాలయాల లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో ఆలయాలను ముస్తాబు చేపట్టి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా దేవాలయాల వేద పండితులు ప్రత్యేక పూజలు చేపట్టే కళ్యాణాన్ని చేపట్టారు. శ్రీ సీతారాముల కళ్యాణం తిలకించేందుకు ఆయా గ్రామాలలోని భక్తులు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులతో దేవాలయాలు కిటకిటలాడాయి. కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, టెంట్లు, ఏర్పాటు చేపట్టి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలను ఆలయ కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లు సమర్పించారు. లలితాపూర్ లో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఊర చెరువు తూము తీసిన వారిని శిక్షించాలి

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరు గ్రామంలోని ఊర చెరువులోని నీటిని తూము ద్వారా బయటకు పంపించిన గుర్తు తెలియని వ్యక్తులను పట్టుకొని శిక్షి ంచాలని ముల్కనూరు గ్రామస్థులు కోరుతున్నారు. చెరువులోని నీటిని దొంగతనంగా తూము ద్వారా బయటకు పంపించే అవసరం ఎవరికి ఉందని గ్రామస్థులు వాపోతున్నారు. గురువారం రోజు రాత్రి సమయంలో పదిన్నర గంటల ప్రాంతంలో ఈ తూమును తెరిచి చెరువులో నీటిని యథేచ్ఛగా బయటకు పంపించిన విషయం తెలుసుకున్న గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించి వారి ప్రొటెక్షన్ ద్వారా ఘటన స్థలానికి వెళ్లి పోలీస్ సహకారంతో సదరు తూమును సరిచేసి చెరువులో నీటిని బయటకు పోనివ్వకుండా ఆపుదల చేశారు. తూము ద్వారా చెరువులో నీటిని విడుదల చేసినట్లు అయితే రానున్న వేసవి కాలం దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఇట్టి విషయంపై గ్రామస్తులు ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించినప్పటికీ వారు సకాలంలో స్పందించలేక శనివారం రోజున ఘటనా స్థలానికి వచ్చి విచారణ చేస్తామని గ్రామస్తులతో మాట్లాడినట్లు సమాచారం. తోమును రహస్యంగా ఓపెన్ చేసిన వారిని పట్టుకుని కచ్చితంగా శిక్షి ంచాలని శనివారం రోజున సంబంధిత శాఖలకు ముల్కనూర్ గ్రామస్థులు ఫిర్యాదు చేస్తున్నట్లుగా సమాచారం. గత కొద్ది రోజుల నుండి ఊర చెరువు లోని నీటి చుట్టే తిరుగుతున్న రాజకీయం పలు అనుమానాలకు తావిస్తోంది.



# మూఢ నమ్మకాలు నమ్మవద్దు

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

మూడు బాటల దగ్గర దిష్టి పేరుతో పెట్టిన నిమ్మకాయలు, కొబ్బరికాయ, తాడు, మద్యం సీసా లాంటి వస్తువులు చూసి భయపడాల్సిన అవసరం లేదు. ఇవన్నీ మూఢనమ్మకాలే, ఇవి ఎవరి జీవితాన్ని మార్చలేవు,ఎవరికీ నష్టం చేయవు అని ప్రజల్లో చైతన్యం నింపే దిశగా ప్రయత్నం చేస్తున్న చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామస్థులు పెద్దపల్లి అరుణ్ కుమార్ చెబుతున్నారు. తమ గ్రామం లో శుక్రవారం రోజున వారి గ్రామం లో మూడు బాటలు కలిపే చౌరస్తా లో ఎవరో పెట్టిన చేతబడి, మంత్రాలకి సంబందించిన వస్తువులను చూసి నమ్మవద్దు, భయపడవద్దు అంటూ మార్నింగ్ వాకింగ్ లో భాగంగా తమ పిల్లలకు వివరించారు. వారు ప్రభాత వార్త ద్వారా మాట్లాడుతూ బ్లాక్ మ్యాజిక్ అనేది లేదు, మంత్రాలతో ఎవరి అదృష్టం మారదు,ఇలాంటి వస్తువులు పెట్టినా ఏమీ జరగదు,భయపెట్టడానికి మాత్రమే ఇవి ఉపయోగిస్తారని అన్నారు. మనిషి జీవితాన్ని మార్చేది ఒక్కటే స్వయంకృషి మాత్రమే అని,కష్టపడితేనే ఫలితం వస్తుందన్నారు. నేర్చుకుంటేనే ఎదుగుదల ఉంటుంది.ప్రయత్నిస్తేనే విజయం సాధ్యమవుతుంది. దేవుడిపై భక్తి వ్యక్తిగతం, అది మనకు ధైర్యం ఇస్తుంది, కానీ మూఢనమ్మకాల పేరుతో భయపెట్టి డబ్బులు తీసుకునే దొంగ బాబాలు, మంత్రగాళ్లు, ముల్లాలు, ఏ మతంలో ఉన్నా నమ్మవద్దు. అలాంటి మోసాలకు పూర్తిగా దూరంగా ఉండాలి.భయం కాదు అవగాహన అవసరం.మంత్రాలు కాదు కష్టపడటం అవసరం.బ్లాక్ మ్యాజిక్ కాదు స్వయంకృషి అవసరం.మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది.మూఢనమ్మకాలను నమ్మకుండా ధైర్యంగా ముందుకు సాగుదాం అని పెద్దపల్లి అరుణ్ కుమార్ అంటున్నారు.



## ఐ ఎం ఏ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

### ఖైదీలకు వైద్య పరీక్షలు

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జైలు లో ఉచిత



వైద్య శిబిరం నిర్వహించారు. ఐఎంఏ , సివివిఏం హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన శిబిరం లో ఖైదీలందరికీ వైద్యపరీక్షలు చేశారు.మహిళా ఖైదీలకు కూడా క్యాన్సర్ పరీక్షలు చేసి అవగాహన కల్పించారు.గుండె సంబంధిత పరీక్షలు కూడా నిర్వహించి మందులు పంపిణీ చేశారు.జైలు సూపరిండెంట్ విజయ్ డేని పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యులు ఆకుల.శైలజ, చాట్ల.శ్రీధర్,నీలిమ,దినకర్ లతోపాటు జైలు సిబ్బంది, సివివిఏం హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**పలు దేవాలయాల్లో శ్రీరాముని కళ్యాణం**

**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

శ్రీరామనవమి వేడుకలు జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పర్వదినం సందర్భంగా పట్టణంలోని ధరూర్ క్యాంపు లో గల కోదండ రాముని ఆలయంలో అలాగే విద్యానగర్లోని ఎడ్లంగడి రామాయణంలో అంగడి బజారులోని మార్కండేయ దేవాలయ సమీపంలో హనుమాన్ వాడాలోనే ఆంజనేయ స్వామి దేవాలయంలో పురాని పేటలోని



శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయంలో తో పాటు దేవాలయాలలో ఉదయం నుండి చిన్న పెద్ద తేడా లేకుండా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కల్యాణాన్ని వీక్షి ంచారు అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం సీతారాముల వివాహ తలంబ్రాలు స్వీకరించి అన్న ప్రసాదం స్వీకరించారు. ఆయా దేవాలయాలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వాలా జ్యోతి లక్ష్మణ్ పలువురు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



# అపరఅయోధ్యలో.. అంత రామమయం..

**కళ్యాణం... కమనీయం.. కడు రమణీయం..**

**ఇల్లందకుంటకు రాష్ట్ర మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కౌశిక్, కలెక్టర్ చిత్రమిశ్రా, సిపి గౌస్అలం.. తరలివచ్చిన భక్తజన సందోహం..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

దక్షిణ భారతదేశంలోని భద్రాద్రి రాములోరి ఆలయానికంటే.. నాటి త్రేతయుగంలోనే వనవాసంలో ఉన్న సీతరామచం ద్రస్వామి స్వయంబు క్షేత్రంగా వెలసిన అపర అయోధ్యగా పిలువబడుతున్న కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతరామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం సీతరాముల కళ్యాణం.. వేలాదిగా తరలివచ్చిన భక్తజన సందోహం మధ్యన కమనీయం.. కడు రమణీయంగా వేద బ్రాహ్మణులు శేషం వంశీధరచార్యులు, డింగరి హరికృష్ణమాచార్యులు, శేషం సీతరామచార్యులు, డింగరి రవీంద్రచార్యుల వేద మంత్రోశ్చరణల మధ్య అభిజిత్ లగ్న ముహుర్తంలో సీతరామచంద్రస్వామి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి జిల్లాలోనే ఏకైక ఇండోమెంట్ పురాతన దేవాలయంగా వాసికెక్కిన రాములోరి ఆలయ కార్యనిర్వహణ అధికారి, ఆలయ సేవకుల ఆధ్వర్యంలో ఆకాశమంత చలువ పందిళ్లు వేసి... భూదేవి అంత పీటలపైన సప్తవర్ణాల పుష్పాలతో.. దేదివ్యమానంగా అలంకరించిన కళ్యాణ వేదిక వద్దకు శ్రీరామచంద్రస్వామిని, సీత లక్ష్మణ సమేతుడైన రామచంద్రమూర్తి ఉత్సవ మూర్తులను ఆలయ గర్బగుడి నుండి పల్లకిలో మేళా తాళాలు, మంగళవాయిద్యాల మధ్య ఎదుర్కోళ్ల మంటపానికి తీసుకువచ్చి వేదికపై ఆసిన్నులు చేసారు. ఈసారి కళ్యాణ మహోత్సవానికి అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున బిసి రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్రెడ్డి, జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా, పోలీస్ కమీషనర్ గౌస్ అలం, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్బాబు సీతరామచంద్రస్వామికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు అత్యంత భక్తిశ్రద్దలతో మేళాతాళాలల మధ్య వేద బ్రాహ్మణులు మంత్రాలు పటిస్తుండగా, వేడుకగా వచ్చి కళ్యాణ వేదికపై వచ్చి సమర్పించారు. ఈ కళ్యాణ తంతుకు అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాక్డే, లక్ష్మి కిరణ్, హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి, జిల్లా ఎండోమెంట్ అధికారి అడిషనల్ కమీషనర్ సుప్రియ, హుజురాబాద్ ఆర్డివో రమేష్ బాబు, తహసిల్దార్లు వెంకట్రెడ్డి దేవస్థానం ఈవో సుదాకర్, జమ్మికుంట మున్సిపల్ మొలుగు ప్రశాంత్కుమార్ (దిలీప్), హుజురాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ రోంటాల సుహాసినిలు హాజరైయ్యారు. కళ్యాణ మహోత్సవ సమయానికి ముందే హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్లు ఇల్లందకుంట రాములోరి ఆలయానికి చేరుకుని, గర్బగుడిలో మూలవిరాట్కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణానికి కరీంనగర్ జిల్లాతో పాటు భూపాలపల్లి, హన్మకొండ, పెద్దపల్లి జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరుకాగా, హుజురాబాద్ నియోజకవర్గంలోని నలుదిక్కులా నుండి వేల సంఖ్యలో మహిళలు, పిల్లలు, వృద్దులు మాలలు ధరించిన ఆంజనేయస్వాములు తరలివచ్చారు. గతంలో ఏనాడు జరగని విధంగా ఈ సారి ఆశేశంగా తరలివచ్చిన వేలాది మంది సీతరామచంద్రస్వామి భక్తుల ద్వారా బ్రాహ్మణులు కళ్యాణానికి ముందు.. కన్యాధనం చేస్తున్న సమయానికి ముందు భక్తుల నోటితో దైవసంకల్పం వచనాలు చెప్పించడంతో సర్వత్ర రాములోరి భక్తుల్లో ఆనందోత్సవాలు, హర్షధ్వనాలు వ్యక్తం అవుతున్నాయి. రాములోరి వేదిక వద్దకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, శాసనసభ్యులు పాడి కౌశిక్రెడ్డి దంపతులు, కలెక్టర్ చిత్రమిశ్రా, పోలీస్ కమీషనర్ గౌస్ అలంలు మంటపం ముందు గద్దెలపై కూర్చున్నారు. మరో వైపు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, బిజెపి పార్టీ శ్రేణులు ఆసిన్నులు అయ్యారు. కొన్నిమార్లు జై శ్రీరాం అన్న నినాదాలతో.. ప్రాంగణం మారుమ్రోగిపోయింది. సరైన సమయానికి రాములోరి కళ్యాణం, ముత్యాల తలంబ్రాల తంతు ముగియడంతో ఒక్కసారిగా వేదికపైన ఆర్డివో అధికారికంగా ఉన్నప్పటికి జనం తోపుకుంటు వేదికపై వెళ్లినప్పుడు వేదికపైన ఉన్నవారు చాలా ఇబ్బందులకు గురికావల్సి వచ్చింది. ఈ సంఘటనలో పోలీస్ సిబ్బంది సమయస్పూర్తితో వ్యవహరించి అందరిని అక్కడి నుండి పంపించివేసారు. వేదికపైన ఉన్న ఇతర అధికారులు కిందికి రావడానికి తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారు. ఒక్కసారిగా కళ్యాణ తంతు ముగిసిన తదుపరి భక్తులు బయటకు వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝూన్సి రవీందర్, ప్రముఖ వ్యాపారులు బచ్చు



భాస్కర్, దొనకొండ మల్లారెడ్డి, ముక్క శివకుమార్, గద్రెపల్లి రాజమౌళి (జిఆర్ఎం), ముక్క నారాయణ, ఆకినపల్లి మురళి, సతీష్లతో పాటు వందలాది మంది ప్రముఖులు పాల్గొన్నారు.

**మహాఅన్నదాన కార్యక్రమం..**

జమ్మికుంట రైస్ మిల్లర్స్, కాటన్ మిల్లర్స్, వ్యాపార, వాణిజ్య వర్గాల ఆధ్వర్య ంలో ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు భోజనాలు చేసారు. భోజనాల వద్ద మహిళలు, పిల్లలు తీవ్ర తోపులాటలో ఇబ్బందులకు గురైయ్యారు. ఏదిఏమైనప్పటికి ఇల్లందకుంట రాములోరి కళ్యాణంతో అంత రామమయంగా అనువనవున రాములోరి మూడు నామాలు ప్రతి ఒక్కరి నుదుటిమీద దర్శనమిచ్చాయి. ఈ రాములోరి కళ్యాణానికి హుజురాబాద్ ఆర్టిసీ డిపో నుండి, పలు ప్రాంతాల నుండి బస్సులు విరివిరిగా నడిపించడం, మహిళలకు ఉచితంగా ప్రయాణం ఉండడంతో, బస్సులలో భక్తులు కిక్కిరిసిపోయారు. రాములోరి మహా కళా ్యణోత్సవానికి ఇల్లందకుంట దేవస్థానం రెనోవేషన్ అధ్యక్షులు ఇంగిలె రామారావు, పాలకవర్గ సభ్యులు, సీనియర్ కాగ్రెస్ నాయకులు దేశిని కోటి, గూడేపు సారంగపాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందంలతో పాటు సుమారు 50వేల మంది భక్తులు హాజరుకాగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి ఆధ్వర్యంలో సిఐలు రామకృష్ణ, రూరల్ సిఐ లక్ష్మినారయణలతో పాటు పలువురు ఎస్సైలు, రెండు వందల మంది పోలీస్ సిబ్బంది గట్టి ఏర్పాట్లు నిర్వహించారు.

**హుజురాబాద్ డివిజన్లో రాములోరి కళ్యాణాలు..**

హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట, శంకరపట్నం, సైదాపూర్ మండలాల పరిధిలో శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన డివిజన్లోని

శ్రీ సీతరామచంద్రస్వామి ఆలయాలలో సీతరామచంద్రస్వామి కళ్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. జమ్మికుంట పట్టణంలోని రైల్వే కాలనీలో జరిగిన సీతరామ కళ్యాణ మహోత్సవానికి స్థానిక శాసనసభ్యులు పాడి కౌశిక్రెడ్డి దంపతులు, మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్రావు దంపతులు హాజరై పట్టువస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమరి ్పంచారు. ఇది ఇలా ఉండగా పట్టణంలోని ఆబాది జమ్మికుంట శ్రీ చెన్నకేశవస్వామి ఆలయం, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం, వావిలాల సీతరామచంద్రస్వామి ఆలయం, హుజురాబాద్ పట్టణంతో పాటు చెల్పూర్ సీతరామచం ద్రస్వామి ఆలయంలో ప్రముఖ వేద పండితులు ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ, బస్మాంగుల శంకరయ్య, ప్రసాదాచార్యులు, రాములోరి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. కమలాపూర్ మండల కేంద్రంలోని సీతరామచంద్రస్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం జరుగగా, వావిలాల గ్రామంలో సీతరామచంద్రస్వామి వైభవంగా నిర్వహించారు. ఈ ప్రధాన ఆలయాలతో పాటు గ్రామాగ్రామాన రాములోరి కళ్యాణాలు ఘనంగా అత్యంత భక్తిశ్రద్దలతో జరిగాయి. ఎక్కడ చూసిన అంత రామనామస్మరణతో నియోజకవర్గం మారుమ్రోగిపోయింది.

**ముస్లిం భక్తుల పట్టువస్త్రాలు, ముత్యాల తలాంబ్రాల సమర్పణ..**

అపరభద్రాద్రి ఇల్లందకుంటలో శుక్రవారం జరిగిన సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి జమ్మికుంట పట్టణానికి చెందిన ముస్లిం మహిళా అబేదాబాను మరికొందరు స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ సందర్బంగా ఆబేదాబాను మాట్లాడుతూ తాను స్వయంగా తయారు చేసినటువంటి పట్టువస్త్రాలు సమర్పించడం తనకు తృప్తినిచ్చిందన్నారు. ఇక ప్రతి సంవత్సరం పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తానని ముస్లిం మహిళ అబేదాబాను వెల్లడించారు. ఈ సంఘటన ఆనందోత్సవాలతో భక్తులు హర్షం వ్యక్తం చేసారు.









## హుజూరాబాద్ వార్త



## గ్రామ గ్రామాన వైభవంగా ...... సీతారాముల కళ్యాణం.

వీణవంక, ప్రభాత వార్త:

వీణ వంక మండలం లోని పోతిరెడ్డి పల్లి, హిమ్మత్నగర్, వల్బాపూర్, కొండపాక తో పాటు గ్రామమాన శుక్ర వారం సీతారాముల



కల్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పోతిరెడ్డి పల్లి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు పరిపాటి వంశీయులు, హిమ్మత్ నగర్ లో ఆలయ కమిటీ చైర్మన్ నల్ల తిరుపతి రెడ్డి, కొండపాక లో ఆలయ కమిటీ , వల్బాపూర్ లో ఆలయ కమిటీ ల ఆధ్వర్యములో పట్టు, వస్త్రాలు తలంబ్రాలు తీసుక రాగా వేద పండితుల మంత్రోచరణ లతో వందలాది మంది భక్తుల నడుమ సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి జడల శ్రీకాంత్, సర్పంచులు గజ్జల మొగిలయ్య, వీరస్వామి, అందే శ్రీమతి ఉప సర్పంచులు నామని విజేందర్, సంధ్య రాజు, మాజీ విండో డైరెక్టర్ కామిడి కావ్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దేవేందర్, శివాలయ కమిటీ చైర్మన్ పల్లెవేన రాజకుమార్, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ గొరిగే శ్రీనివాస్, వైస్ చైర్మన్ నాంపల్లి కుమార స్వామి ల తో పాటు ఆయా గ్రామాల పెద్దలు పాల్గొన్నారు........ హిమ్మత్ నగర్ లో పండ్ల పంపిణీ.....వీణ వంక మండలం హిమ్మత్ నగర్ లో జరిగిన సీతారాముల కల్యానానికి విచ్చేసిన భక్తులకు అదే గ్రామానికి చెందిన గే ళ్ళ కొమురయ్య రెండు వేల మంది అరటి పండ్లు పంపిణీ చేశారు.

## జమ్మికుంట పట్టణంలో వైభవంగా సీతారాముల కళ్యాణం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా సీతారాముల కళ్యాణం వేద పండితులు శాస్త్రోక్తంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో, ఆబాది జమ్మికుంటలో గల శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో, మారుతి నగర్ లో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, మండలంలోని వావిలాల గ్రామంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం పేద పండితుల మంత్రోచ్చారణ మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయాలు రామనామ స్మరణతో మారు మ్రోగాయి. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణ తంతును వీక్షి ంచారు. పంచముఖ హనుమాన్ దేవాలయ చైర్మన్ పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన పంచముఖ హనుమాన్ దేవాలయంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ పాల్గొని కళ్యాణాన్ని వీక్షి ంచారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ పొనగంటి సంపత్ 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొలుగూరి సదయ్య, ఉడుగుల మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిని రవి, పిడుగు భాగ్యలక్ష్మి ్మ, ప్రతాప్ రెడ్డి, బాబు,



# కళ్యాణ వైభోగం.. శ్రీ సీతారాముల కళ్యాణం

### పెద్దపల్లిలో ఘనంగా శ్రీ రామ నవమి వేడుకలు

### పాల్గొన్న కలెక్టర్,ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త:





పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శ్రీ రామనవమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరి గాయి. జిల్లా కేంద్రంతోపాటు పలు గ్రామాల్లోని ఆలయాలు శ్రీ రామ నవమి సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. ప్రధానంగా రామాలయాలు, ఆంజనేయ స్వామి ఆలయాల వద్ద శ్రీ సీతారాముల వేడుకలను వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కళ్యాణ తంతుతో శ్రీ రామనామ స్మరణతో ఆలయాలు మారుమోగింది. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణ వేడుకలు కనువిందుగా జరిగాయి. ఈ వేడుకల్లో వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దీంతో ఆలయాలు జనసంద్రంగా మారాయి. పెద్దపల్లి శాంతినగర్ లోని శ్రీ కోదండ రామా లయంలో సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని స్వామివారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం జరిగిన ఈ వేడుకలో పాల్గొనడం అదృష్టమని, రాముడి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్లా మల్లయ్య, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కౌన్సిలర్లు మొలుగూరి కమల్, కొమ్ము సుధాకర్, దొడ్డుపల్లి జగదీష్, ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కళ్యాణాన్ని వీక్షి ంచి తరించారు.

# దళితరత్న కవ్వంపెల్లి సతీష్‌కు ఆత్మీయ సన్మానం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ పెద్దపల్లి జిల్లా సభ్యుడిగా నియమితులైన దళితరత్న కవ్వంపెల్లి సతీష్‌కు రామగుండం గురుకుల కళాశాలలో ఘన సన్మానం నిర్వహించారు. గురుకుల కళాశాల పేరెంట్స్ కమిటీ, అధ్యాపక బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాధవి మాట్లాడుతూ, కవ్వంపెల్లి సతీష్ గురుకుల కళాశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు మెరుగ్గా ఉండాలని ఎప్పటికప్పుడు కృషి చేస్తూ, కళాశాల సమస్యల పరిష్కారంలో ముందుండేవారని కొనియాడారు. ఆయనకు లభించిన ఈ బాధ్యతతో విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సన్మాన గ్రహీత కవ్వంపెల్లి సతీష్ మాట్లాడుతూ, తనను ఈ పదవికి నియమించిన జిల్లా కలెక్టర్ హర్ష, సహకరించిన శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. తన సేవా కార్యక్రమాలకు తోడ్పడిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, గురుకుల పేరెంట్స్ కమిటీ సభ్యులు, మిత్రులు, కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యతతో ప్రజలకు మరింత సేవ చేయడానికి అవకాశం లభించిందని, విద్యార్థులు, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఉషారాణి మురళి, వైస్ చైర్మన్ మాధవి, ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి, కోశాధికారి అంజలి, కార్యదర్శులు రజిత, సంధ్య, నాయకులు కన్నం సంపత్, నవీన, శైలజ, కళ్యాణి, జ్యోతి, ప్రియాంకతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కోనరావుపేట గ్రామంలో శుక్రవారం రామా లయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు నడుమ ఉత్సవ మూర్తులకు కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాములను ప్రత్యేకంగా అలంకరించి కళ్యాణ ఘట్టాన్ని భక్తులు కన్నుల పండువగా తిలకించారు. ఆలయ ప్రాంగణం అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని భక్తులు భక్తి పరవశంలో మునిగిపోయారు. జై శ్రీరామ్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. కళ్యాణ కార్యక్రమం అనంతరం భక్తులకు అన్న దానం నిర్వహించగా, ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో ఏర్పాట్లు చేసి సేవలందించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదు పాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్ల నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కత్తెర్ల రాయమల్లు, బిజెపి రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, కూసుకుంట్ల రాంగోపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ మండలంలోని ఐతరాజుపల్లి, బొంతకుంటపల్లి గ్రామాలతో పాటు సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రినగర్, మార్కండేయ కాలనీల్లో శ్రీరామనవమి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం రామాలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్స వాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో వీక్షించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు, గ్రామ ప్రజలు పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## భక్తి పారవశ్యంలో శ్రీరామ కళ్యాణ మహోత్సవం



**ఎన్టీపీసీ, ప్రభాతవార్త:** ఎన్‌టీపీసీ పరిధిలోని ఆలయాల్లో గురువారం శ్రీరామ కళ్యాణ మహో త్సవం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా నిర్వ హించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రాల ఘోషల మధ్య సంప్రదాయబద్ధంగా సీతారాముల దివ్య కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని భక్తులు భక్తి పరవశంలో మునిగిపోయారు. ఉదయం తొలిపూట నుంచే భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి సమీప ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మహోత్సవంలో పాల్గొని శ్రీరాముని దివ్య కళ్యాణాన్ని దర్శించుకున్నారు. 'జై శ్రీరామ్' నినాదాలతో ఆలయ ప్రాంగణం మారు మోగింది. కళ్యాణ కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహిం చగా, ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో ఏర్పాట్లు చేసి సేవలం దించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎన్‌టీపీసీ ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్మిక సంఘాల (యూనియన్) ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై దివ్య కార్యక్రమాన్ని తిలకించారు. శ్రీరామ కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయాలు విద్యుత్ దీపాలతో అలంకరించబడగా, ప్రత్యేకంగా పూలతో అలంకరణలు చేసి వేడుకలకు మరింత శోభ చేకూర్చారు. కార్యక్రమం మొత్తం భక్తి, ఆధ్యాత్మికత, సంప్రదాయాల సమ్మేళనంగా కొనసాగి ఘనంగా ముగిసింది.

## గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

### హనుమంతునిపేట గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్

### రూ.15లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** పెద్దపల్లి నియోజక వర్గంలోని గ్రామాల



అభివృద్ధికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణ రావు ఎంతగానో కృషి చేస్తున్నారని హనుమంతునిపేట గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి మండలం హనుమంతునిపేటలో రూ.15 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. తమ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేకల కుమార్, కాంగ్రెస్ నాయకులు తిరుపతి రావు, మాజీ సర్పంచ్ మేకల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామ కళ్యాణం

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:** మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధి ఉషన్నపల్లి గ్రామంలోని శ్రీ ఆభయాంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరి గింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఫార్మర్ ఐ డి సి చైర్మన్ ఈద శంకర్ రెడ్డి వాసంతి దంపతులు సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇది వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ మం డల ప్రజలు ఆయురారోగ్యాలతో సిరిసంపద తో అష్టైశ్వర్యాలు పొందాలని వారు దేవుని వేడుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు



# కొండగట్టులో సైకత కళా శిల్పాల ప్రదర్శన ప్రారంభించిన ఎమ్మెల్యే

మల్యాల/ ప్రభాతవార్త

కొండగట్టు దిగువ ప్రాంతంలో శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి ఆవరణలో ఏర్పాటుచేసిన సైకత కళా శిల్పాల ప్రదర్శన ను శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు, శ్రీరామ నవమి నుండి పెద్ద హనుమాన్ జయంతి వరకు కొనసాగే ఈ ప్రదర్శనలో ఇసుక రేణువులతో సజీవంగా శ్రీ రాముడు, సీత, హనుమంతుని సైకత శిల్పంలో ఏర్పాటు చేశారు, అంతేకాకుండా శ్రీరామ చరితము సైకత దైవ దర్శనం లో భాగంగా వినాయకుడు, ఎల్లమ్మ తల్లి శిల్పాలను కూడా కళ్లకు కట్టినట్టు



సజీవ దృశ్యాలను ఇసుక తో తీర్చిదిద్ది పరువురిని ఆకట్టుకునే విధంగా, ప్రదర్శనను ఏర్పాటు చేశారు, అంతేకాకుండా, శ్రీరామ చరితములో రామాయణంలోని అద్భుతం ఘట్టాలను ఇసుకతో సజీవంగా ఆవిష్కరించి హనుమంతుడు సంజీవని పర్వతాన్ని తీసుకువచ్చిన ఘట్టం ను అద్భుతమైన శిల్పాన్ని కూడా ఇందులో పొందుపరిచారు, కాగా, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, భక్తి సాంస్కృతి భారతీయ సాంప్రదాయాల విలువలను ప్రజలకు చేరవేసేలా ఆధ్యాత్మిక వేదికగా ఈ ప్రదర్శన నిలుస్తుందని అన్నారు,కాగా, ప్రదర్శనకు సంబంధించిన శిల్ప కళాకారుడు బాలాజీ వర ప్రసాద్ వివరించారు, కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజర్ కోరుకంటి శిరీ, శ్రీధర్ రావు తోపాటు పవన్ చారి , ముత్యంపేట సర్పంచ్ ఆదిరెడ్డి పాల్గొన్నారు,

## కొండగట్టు అంజన్న ఆలయంలో వైభవంగా రాములోరి లగ్గం

మల్యాల/ ప్రభాతవార్త



తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా రాములోరి పెళ్లి అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో శ్రీరాములవారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకించి ఏర్పాటుచేసిన పెళ్లి వేదిక వద్దకు మంగళ వాయిద్యాలతో ఎదుర్కొని వచ్చి అనంత రం భక్తుల సమక్షంలో శ్రీ సీతారాముల వారి పెళ్లి మహోత్సవా న్ని వైభవంగా జరిపారు, కొండగట్టు రాములవారి పెళ్లి కార్యక్రమానికి భారీ సంఖ్యలో హనుమాన్ దీక్ష స్వాముల తో పాటు, భక్తులు తరలివచ్చి తిలకరించారు, కాగా, అంజన్న ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు , పూజలు నిర్వహించారు, ఈవో అంజన రెడ్డి, ఏ ఈ ఓ హరిహరనాథ్, సూపరిండెంట్లు సునీల్, చందు, స్థానాచార్యులు కపిందర్ ,ఉప ప్రధానార్చకులు చిరంజీవి , రామకృష్ణ తో పాటు ఆలయ అర్చకులు పాల్గొన్నారు,

## మద్దుట్లలో మంచినీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో ఈ వేసవిలో ప్రజలకు మంచినీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ సంకుర్తి తిరుపతి తెలిపారు, గ్రామంలో వివిధ వార్డులలో ఉన్న చేతిపంపుల పనితీరునుపరిశీలిస్తూ, చెడిపోయిన వాటిని వెంటనే మరమ్మతు చేపిస్తున్నట్లు సర్పంచ్ తిరుపతి తెలిపారు, గ్రామ ప్రజలకు మంచినీటి ఇబ్బందులు కలగవద్దని ముందు జాగ్రత్తగా నీటి సరఫరా పైపులైను, చేతి పంపులను పరిశీలించి, అవసరమైన మరమ్మత్తు పనులను ఆపకుండా యుద్ధ ప్రాతిపదికపై చేపడుతున్నట్లు ఆయన వివరించారు, ఈ మేరకు ఎస్సీ కాలనీలో చెడిపోయిన బోరింగ్ మరమ్మత్తు చేయించి ప్రజలకు ఇబ్బందులు తొలగించినట్లు ఆయన తెలిపారు,



## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జువ్వాడి చొక్కా రావు వ్యవసాయ మార్కెట్ కమిటీ చొప్పదండిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మొట్టమొదటి మొక్కజొన్న కొనుగోలు కేంద్రం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా ఈ కొనుగోలు కేంద్రం నిర్వహించబడు ఉందని తెలిపారు. రైతులు తాము ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న పంటను ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలకు 2400/ లకు చొప్పదండి వ్యవసాయ మార్కెట్లో ప్రభుత్వం కల్పించే మద్దతు ధరపై అమ్ముకోవాలని సూచించారు. రైతులు తొందరపడి తాము పండించిన పంటను తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ అధ్యక్షులు కొత్తూరి మహేష్, ఉపాధ్యక్షులు మునిగాల రాజేందర్, మున్సిపల్ చైర్పర్సన్ వడ్లూరి సరిత, శ్రీనివాస్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు సునీత అశోక్, గుర్రం రాజేందర్ రెడ్డి, పిట్టల వెంకటేష్, కన మల్ల రాజశేఖర్, ఒలుగొత్తుల సురేష్ గుర్రం సుజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు మార్కెట్ డైరెక్టర్లు సాంబమూర్తి, శ్రీనివాస్, కొమరయ్య, స్వామి, రవి, మార్కెట్ కార్యదర్శి రాజేశ్వరి సొసైటీ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి సిబ్బంది తిరుపతి రమణారెడ్డి చెంబయ్య రాజమోళి శ్రీనివాస్ లు పాల్గొన్నారు

## అంగరంగా వైభవంగా శ్రీరాములోరి కళ్యాణం

**కులామతాలకు అతీతంగా పట్టు వస్త్రాలు సర్పంచ్ మొయిజ్**

రామడుగు ప్రభాతవార్త :

శ్రీరామ నవమి సందర్భంగా రామడుగు మండల కేంద్రం లోని విఠలేశ్వర వెంకటశ్వరా దేవాలయం లో సర్పంచ్ మొయిజ్ ఆధ్వర్యంలో రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.. కులామతాలకు అతీతంగా సర్పంచ్ మొయిజ్ స్వామివారికి పట్టు వస్రాలు సమర్పించారు. వెదిరా గ్రామం లోని హరిహర క్షేత్రం లో,వెంకట్రావుపల్లి, గోపాల్ రావు పేట, శానగర్, దేవాయాలల్లో సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు నిర్వహించారు. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ధర్మానికి, సుపరిపాలనకుప్రతీకగా నిలిచిన ఆదర్శ పురుషుడు, కర్తవ్య పరాయణుడు శ్రీరాముడు.ఆయన అవతరించిన రోజు, ఆయన కళ్యాణం జరిగిన రోజు మనం శ్రీరామనవమి వేడుకలను జరుపుకుంటాం అని,ఈ సందర్భంగా చొప్పదండి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు.కార్యక్రమంలో సుంకే రవిశంకర్ రాష్ట్ర నాయకులు వీర్ల వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు గంటల జితేందర్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు భక్తులు తదితరులు పాల్గొన్నారు..



**చొప్పదండి వార్త**

## శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాత వార్త :



గంగాధర మండలంలోని ఉప్పరమల్యాల, కురిక్యాల, మధురానగర్ గ్రామాల్లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక పూజలు చేశారు. ఉప్పరమల్యాలలో కొండగట్టు దేవాలయం నుంచి వచ్చిన పట్టు వస్త్రాలను స్వామివారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం పండుగలకు ప్రత్యేక గుర్తింపునిస్తోందని పేర్కొన్నారు. ప్రజలు శ్రీరామనవమి వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, ఎమ్మార్వో.రజిత, ఎంపిడీఓ .దమ్మని రాము,మండల సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, కురిక్యాల సర్పంచ్ కాదరి హారిక కనుకయ్య, వేముల భాస్కర్,రెండ్ల శ్రీనివాస్, బాసవేణి శ్రీనివాస్,కర్ర బాపు రెడ్డి,మేర్జ కొండయ్య, గుండారపు మధు,కనకట్ల తిరుపతి, కర్ర కార్తిక్ రెడ్డి, మ్యాక వినోద్,గుండారపు సంపత్,అదుర్తి ఎల్లయ్య, రాగుల సుధాకర్,శనిగరపు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

మల్యాల /ప్రభాతవార్త



శ్రీరామనవమి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని శుక్రవారం కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ ఈవో అంజనా రెడ్డి, అర్చకులు ఆయనకు స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఏఎంసీ చైర్మన్ బత్తిని మల్లే శ్వరి శ్రీనివాస్ గౌడ్, ముత్యంపేట సర్పంచ్ ఆదిరెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, నాయకులు ఆనంద రెడ్డి, మేక లక్ష్మణ్, సర్వపూర్ సర్పంచ్ జంగిలీ హనుమంతు, బండి రవి గౌడ్ పాల్గొన్నారు,

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న జడ్జిలు

మల్యాల/ప్రభాతవార్త



శ్రీరామ నవమి సందర్భంగా రామ కోణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని శుక్రవారం జగిత్యాల కోర్టుకు చెందిన పలువురు జడ్జీలు దర్శించుకున్నారు, ప్రిన్సిపల్ జడ్జి రత్న ప్రభావతి, అడిషనల్ జిల్లా జడ్జి నారాయణ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి లావణ్య లు స్వామివారి సన్నిధిలో దర్శించుకోగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను , ఆశీస్సులను అందజేశారు,

# అభయాంజనేయ స్వామి సన్నిధిలో శ్రీరామనవమి సంబరాలు

- నవగ్రహాల ప్రతిష్ఠాపన వైభవం
-పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:

వేములవాడ రూరల్ మండలంలోని ఫాజుల్ నగర్ గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా నవగ్రహాల ప్రతిష్టాపన మరియు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఉదయం వేళల్లో వేదమం త్రోచ్చారణల మధ్య నవగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించగా, అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణం భక్తుల హర్షధ్వానాల మధ్య సాంప్రదాయబద్ధంగా జరిగింది. ఈ పుణ్యకార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో, ఐకమత్యంతో జీవించాలని ఆకాంక్షించారు. ఆలయ ప్రాంగణం మొత్తం పుష్పాల



కరణలతో, మంగళవాయిద్యాలతో పండుగ వాతావరణాన్ని సంతరిం చుకుంది. ఈ వేడుకలో కౌన్సిలర్లు వంగల శ్రీనివాస్, మామిండ్ల అమర్నా, రేగుల శ్రీకాంత్, జంకె మధు, లికిత శేఖర్, మాజీ వైస్ ఎంపీపీ జక్కుల కవిత తిరుపతి, ఆలయ చైర్మన్ పోగుల రాకేష్, వైస్ చైర్మన్ చెక్కరి తిరుపతి మరియు బిజెపి నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో మహా మంగళహారతితో భక్తులు భక్తి పరవశులయ్యారు.

# వైభవంగా సీతారాములోరి కళ్యాణం

అధిక సంఖ్యలో హాజరైన భక్తులు

రుద్రంగి ప్రభాత వార్త :

శ్రీరామ నవమిని పురస్కరించుకొని రుద్రంగి మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో శుక్రవారం సీతారాములోరి కళ్యాణంఅంగరంగ వైభవంగా జరిగింది. ఆలయాన్ని మామిడి, అరటి ఆకులతో అత్యంత సుందరంగా అలంకరించారు. ఆలయంలో ఉదయం నుండే అర్చకులు, ఆలకమిటీ సభ్యులు హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించామని కమిటీ సభ్యులు తెలిపారు. దాదాపు 200 మంది హనుమాన్ భక్తులు జై శ్రీరాం, జై హనుమాన్అనే నామస్మరణతో వీధుల గుండా తిరుగుతూ శోభాయాత్రను చేపట్టారు. మండల కేంద్రంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సర్పంచ్గండి నారాయణ, సీతారాములోరి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆనాటి సీతారాముల కాలంలోప్రజలు ఏవిధంగానైతే సుఖశాంతోపాలతో



ఉన్నారో అలాంటి పరిస్థితులు మళ్ళీ రావాలని, సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు ఆనందంగా ఉండాలనికోరుకున్నారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చలువ పందిర్లు, నీటి వసతి, అన్నదానంఏర్పాటు చేశామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గట్ల మీనయ్య, సామ మోహన్ రెడ్డి, నాయకులు అర్చకులతోపాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# సిఎం చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్న వంగపల్లి మణి సాయి వర్మ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వేములవాడ మండలంలోని నమిలిగుండవల్లి గ్రామానికి చెందిన నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) అవార్డు గ్రహీత వంగపల్లి మణి సాయి వర్మ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు అందుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో తనకు లభించిన గుర్తింపుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం కూడా కారణమని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఎంపికైన ముప్పైమంది అవార్డు గ్రహీతల జాబితాలో తెలంగాణ తరఫున ఏకైక వ్యక్తిగా నిలవడం తనకు గర్వంగా ఉందని తెలిపారు. విద్యార్థి దశ నుంచే ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల పట్ల ఆసక్తి పెంచుకుని, గ్రామాల్లో శుభ్రతా కార్యక్రమాలు, మొక్కలు నాటడం, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య అవగాహన ర్యాలీలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న అనుభవాలను ముఖ్యమంత్రికి వివరించారు. యువతలో సేవా తత్వం పెంపొందించాలంటే రాష్ట్ర స్థాయి నుంచి ప్రోత్సాహం అవసరమని, అందుకోసం రాష్ట్ర, జిల్లా, విశ్వవిద్యాలయ స్థాయిల్లో ఎన్ఎస్ఎస్ పురస్కారాలను ప్రారంభించాలని సూచించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా ఈ విధమైన పురస్కార వ్యవస్థ లేకపోవడం వల్ల అనేక మంది సేవా భావన కలిగిన విద్యార్థులు గుర్తింపునకు నోచుకోలేకపోతున్నారని అభిప్రాయపడ్డారు. సమాజాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, కమ్యూనిటీ సేవల రంగాల్లో ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి తన సిద్ధతను తెలియజేశారు. ఈ సమావేశానికి సహకరించిన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో యువత సేవా దృక్పథాన్ని బలపరిచే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# సెస్ డైరెక్టర్ పరామర్శించిన సెస్ జిల్లా చైర్మన్ చొక్కాల రామరావు

రుద్రంగి ప్రభాత వార్త :



రుద్రంగి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం తండ్రి చిన్న గంగారాం అనారోగ్యంతో బాధపడుతూ వారి నివాసంలో చికిత్స పొందుతుండగా శుక్రవారం సెస్ జిల్లా చైర్మన్ చొక్కాల రామరావు, సెస్ డైరెక్టర్లు పరామర్శించారు. ఈ సందర్భంగా సెస్ జిల్లా చైర్మన్ చొక్కాల రామరావు మాట్లాడుతూ. సెస్ డైరెక్టరఆకుల గంగారాం తండ్రి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ సెస్ డైరెక్టర్ హరిచరణ్, సెస్ ఎతకుమారస్వామి, నాయకులు ఉప్పులూటి గణేష్, చెప్యాల గణేష్, సెస్ సిబ్బందిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నవోదయకు ఎంపికైన విద్యార్థినికి సన్మానం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన ఎనగంటి మనుశ్రీ నవోదయ ఎంపికైనందుకు ఆమెను ఘనంగా సన్మానించినట్లు సర్పంచి జిన్నా అనుష తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం నుండి నవోదయ సీటు సాధించడం గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇక్కడ ఉపసర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకుడు జిన్నా అనిల్, వార్డు సభ్యులు జాగిరి ఆనందం, జిన్న అర్జున్ , నందగిరి సాయి ,కదిరె శ్రీకాంత్ , శనిగరం పరిశరాములు , జిన్న విష్ణు , ఎనగంటి నాగరాజు లు ఉన్నారు.

# వేములవాడ వార్త

# వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణం

-భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం జోగా పూర్ గ్రామంలో రామాలయంలో శుక్రవారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం వైభవంగా, కనుల పండవగా జరి గింది. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా స్వామి వారి కళ్యా ణాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది, ఆలయంలో ఉదయం హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఉదయం 11:35 నిమిషాలకు మిధున లగ్న పుష్కరంశామున స్వామి వారి కళ్యాణాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు, ఈ కళ్యాణ వేడుకలకు గ్రామస్తులే కాకుండా చుట్టుప్రక్కల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కళ్యాణం సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, సీతారామచంద్రుని అనుగ్రహంతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని వేడుకున్నారు, అనంతరం ఆలయ ఉత్సవ కమిటీ, గ్రామస్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, ఉప సర్పంచ్ గంట మల్లేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమర బండ సాయి నాయకులు గొట్టె ప్రభాకర్ నాగం రాజ మల్లయ్య, నాగం గణేష్, మురళి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తి రసంతో కళకళలాడిన లింగంపల్లి

- ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:వేములవాడ రూరల్ మండలంలోని





లింగంపల్లి గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను గ్రామ సర్పంచ్ మరియు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై స్వామివారి దివ్య కళ్యాణాన్ని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. వేద మంత్రోచ్చారణల మధ్య పూజారులు శాస్త్రోక్తంగా కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా హనుమాన్ మాల ధరించిన భక్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉదయం నుంచే హనుమాన్ మాలధారులు భజనలు, రామనామ సంకీర్తనలు చేస్తూ గ్రామ వీధులలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సామ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల సుఖశాంతి, ఐశ్వర్యాభివృద్ధి కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, హనుమాన్ మాలధారులు, యువకులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతా రాముల కళ్యాణం

## -తిలకించి పులకించిన భక్తజనం

మంథని ప్రభాతవార్త:



శ్రీరామ నవమిని పురస్కరించుకొని శుక్రవారం మంథని పట్టణంలో శ్రీ సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా భక్తుల సందడి మధ్యన జరిగింది. పట్టణంలోని గోదావరి తీరంలో శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయం ఆవరణలోనీ శ్రీరాముని దేవాలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా వేద పండితుల సమక్షంలో నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకను తిలకించడానికి మంచిర్యాల జిల్లా శివారం, పౌనూరు, వేలాల తదితర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు ముఖ్యంగా శివ సత్తులు తరలి వచ్చారు. అదేవిధంగా మంథని పట్టణం నుండి అనేక మంది భక్తులు సీతారామ కళ్యాణం తిలకించ టానికి గోదావరి తీరానికి వెళ్లారు. అదేవిధంగా మంథని పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో, లక్ష్మీనారాయణ స్వామి, షిరిడి సాయి, పుట్టపర్తి సాయి దేవాలయాల్లో, ఎరుకల గూడెం లోని హనుమాన్ దేవాలయంలో, శ్రీపాదకాలనీలో శ్రీరామ్ నగర్ లో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభోగంగా భక్తులు నిర్వహించారు. కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకల్లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు, మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు. మండలంలో... శ్రీరామ నవమి పురస్కరించుకొని మంథని మండలం లోని పలు గ్రామాల్లో సీతారామ కళ్యాణాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని గుంజపడుగు, ఉప్పట్ల, నాగారం, ఏక్లాస్ పూర్, రచ్చపల్లి, ఆరెందా , మైదుపల్లి తో పాటు పలు గ్రామాల్లో సీతారామ కళ్యాణ వేడుకలను భక్తులు వైభవంగా నిర్వహించి అన్నదానం చేశారు.

**మండలంలో...** శ్రీరామ నవమి పురస్కరించుకొని మంథని మండలం లోని పలు గ్రామాల్లో సీతారామ కళ్యాణాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని గుంజపడుగు, ఉప్పట్ల, నాగారం, ఏక్లాస్ పూర్, రచ్చపల్లి, ఆరెందా , మైదుపల్లి తో పాటు పలు గ్రామాల్లో సీతారామ కళ్యాణ వేడుకలను భక్తులు వైభవంగా నిర్వహించి అన్నదానం చేశారు.

# మంథని వార్త

## మహిళలు సమాజ దిశా నిర్దేశకులు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మహిళలు సమాజ దిశా నిర్దేశకులని వాక్యోపదేశకులు విజయ రాణి అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో జరిగిన ఇండియా మిషన్ ప్రాంతీయ స్త్రీల కూడిక లో ఆమె వార్షికోపదేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు కుటుంబాన్ని సంఘాన్ని సమాజాన్ని దిశా నిర్దేశం చేస్తారని పిల్లలను చిన్ననాటి నుండే ఆధ్యాత్మిక రంగంలో నడిపిస్తూ క్రమశిక్షణలో పెంచుతారని ఆమె పేర్కొన్నారు. పరిశుద్ధ గ్రంథం బైబిల్ లో మహిళలు కుటుంబాలను సంఘాలను అభివృద్ధి పరచడంలో గొప్ప పాత్ర పోషించారని ఆమె పేర్కొన్నారు. పిల్లలను ప్రతి ఆదివారం చర్చికి తీసుకెళ్లడం సండే స్కూల్ హాజరు అయ్యేటట్లు చేయడం బైబిల్ చదవడం ప్రార్థనలు చేయడం నేర్పిస్తూ చిన్ననాటి నుండే ఆధ్యాత్మికత పెంపొందించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా మహిళలకు బైబిల్ క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సీయోను ప్రార్థన మందిరం పాస్టర్లు దూడ మహేష్, మంథని మార్క్, అజ్మీరా దయారాజు, చిప్పకుర్తి సుధాకర్, సంఘ పెద్దలు అంకరి కుమార్, మంథని ప్రసాద్, అందె రమేష్, రామగిరి కుమార్, దాసరి సదానందం, సీయోను స్త్రీల సమాజం నాయకులు హేమలత, పద్మజ, హేమలత, రేఖ,షారోన్, దీనమ్మ, విజయ, సువార్త, కవితతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్లు దాటిన సీత రాముల కళ్యాణం

## -మంథనిలో వైభవంగా కళ్యాణం

మంథని ప్రభాతవార్త:



శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకలను గత వంద సంవత్సరాల నుండి మంథని పట్టణం లోని పెంజరుకట్ట వీధిలో పోచయ్య అన్నమ్మ నివాసంలో నిర్వహిస్తున్నారు. ఉగాది నుండి శ్రీరామనవమి వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీరామనవమి రోజున భక్తుల సందడితో వేద పండితులు సమక్షంలో కళ్యాణ వేడుకలను నిర్వహిస్తున్నారు. కాల క్రమంలో పోచయ్య అన్నమ్మ వారసుడు దాగం లింగన్న జ్యోతి ఆధ్వర్యంలో ప్రస్తుతం సీతారామ కళ్యాణ వేడుకలను నిర్వహిస్తున్నారు. వంద సంవత్సరాల నుండి ఇక్కడ జరుగుతున్న ఈ కళ్యాణ వేడుకలను తిలకించడానికి పట్టణంలోని పలు వీధుల నుండి భక్తులు వచ్చి సీతారాముల కళ్యాణం తిలకిస్తారు. దీనిలో భాగంగా శుక్రవారం శ్రీరామ నవమి సందర్భంగా వేద పండితుల సమక్షంలో సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాగం జ్యోతి లింగన్న మాట్లాడుతూ తమ తాత పోచయ్య అన్నమ్మ లకు ముందు పూర్వికులు శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం నిర్వహించే వారని వారి వారసత్వంగా నేటికీ తాము ఈ వేడుకను సాంప్రదాయ బద్ధంగా వేద పండితుల సమక్షంలో కళ్యాణ వేడుకలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కళ్యాణ వేడుకలను తమ తదనంతరం కూడా తమ వారసులు కొనసాగిస్తారని తెలిపారు.

# మండలంలో వైభవంగా సీతారాముల కళ్యాణం

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం పన్నూరు, రత్నాపూర్ , కల్వచర్ల , మారుతి నగర్ సెంటనరి కాలనీ, వకీల్ పల్లె, బేగంపేట , నవాబ్ పేట, లద్నాపూర్, బుధ వారం పేట, చందనాపూర్, ముస్త్యాల, సుందిళ్ల గ్రామాలలో శుక్రవారం సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సన్నాయి మేళా తాళాలతో ఎదుర్కోలు కార్య క్రమం నిర్వహించి, పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా సెంటనరీకాలనీ శ్రీ కోదండ రామాలయం లో జరిగిన సీతారాముల మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి సీతారాముల కళ్యాణం కన్నుల పండుగ వీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చలువ పందిర్లు, త్రాగునీరు, ఏర్పాటు చేసి, అన్న ప్రసాద వితరణ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా మంథని సిఐ రాజు గౌడ్, రామగిరి ఎస్సై శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో అర్ జీ3 జిఎం. సుంకర మధుసూదన్, ఏ ఎల్ పి జిఎం. కోలిపాక నాగేశ్వరరావు, తొట్ల తిరుపతి యాదవ్, గంట వెంకటరమణారెడ్డి, పూదరి సత్యనారాయణ గౌడ్, మేదర బోయిన కుమార్ యాదవ్, కోట రవీందర్ రెడ్డి, ఆయా గ్రామ సర్పంచులు, పల్లె ప్రతిమ పివి రావు, వనం రామచంద్రరావు,రేండ్ల శారద కుమారస్వామి, మంతెన చంటి, చిందం మహేష్, కొండ మంజుల శ్రీనివాస్, సుంకరి మహేందర్, ముస్కుల నరేందర్ రెడ్డి, వీరగోని రమాదేవి శ్రీనివాస్, కన్నూరి రవీందర్, తో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కన్నుల పండగగా శ్రీ సీతారాముల కళ్యాణం

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి గ్రామపంచాయతీ కార్యాలయం నుండి గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులతో కలిసి డప్పు చప్పులతో సోన్నాయి వాయిద్యాల మధ్య మంగళ హారతులతో స్వామివారి కల్యాణానికి పట్టు వస్త్రాలు తలంబ్రాలతో రామాలయానికి చేరుకొని స్వామివారికి అందజేసినారు వేద పండితులు సాయి శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తులు అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ దంపతులు ఉప సర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్ వార్డు సభ్యులు రాచర్ల అశోక్, దూలం సదానందం, చింతం విజయ కుమారస్వామి, తోట ఉమామహేశ్వరి , పెండం లక్ష్మి ఓదెలు, కొంద్ర లక్ష్మణ్, అప్పని తిరుపతి, గొర్ల శ్రీనివాస్, బుద్దే తిరుమల రవి, చింతం తిరుపతి, ముద్దసాని కిరణ్, రాపల్లి రాజయ్య, సిరిగిరి ఎల్లమ్మ రాజారాం, మాజీ ఉపసర్పంచ్ తీర్థాల కుమార్, స్వామివారి భక్త మండలి, భక్తులు గ్రామ పెద్దలు,గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల పండగగా శ్రీ సీతారాముల కళ్యాణం



**ఓదెల,ప్రభాతవార్త:**ఓదెల మండల కేంద్రంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి గ్రామపంచాయతీ కార్యాలయం నుండి గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులతో కలిసి డప్పు చప్పులతో సోన్నాయి వాయిద్యాల మధ్య మంగళ హారతులతో స్వామివారి కల్యాణానికి పట్టు వస్త్రాలు తలంబ్రాలతో రామాలయానికి చేరుకొని స్వామివారికి అందజేసినారు వేద పండితులు సాయి శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని వీక్షి ంచారు అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తులు అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ దంపతులు ఉప సర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్ వార్డు సభ్యులు రాచర్ల అశోక్, దూలం సదానందం, చింతం విజయ కుమారస్వామి, తోట ఉమామహేశ్వరి , పెండం లక్షి ్మ ఓదెలు, కొంద్ర లక్ష్మణ్, అప్పని తిరుపతి, గొర్ల శ్రీనివాస్, బుద్దే తిరుమల రవి, చింతం తిరుపతి, ముద్దసాని కిరణ్, రాపల్లి రాజయ్య, సిరిగిరి ఎల్లమ్మ రాజారాం, మాజీ ఉపసర్పంచ్ తీర్థాల కుమార్, స్వామివారి భక్త మండలి, భక్తులు గ్రామ పెద్దలు,గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కార్మికుల సమస్యల హక్కుల సాధనలో గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ విఫలం

## ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి

**రామగిరి ప్రభాతవార్త:** సింగరేణి గుర్తింపు సంఘంగా ఏఐటియుసి కార్మికుల సమస్యల పరిష్కారం మరియు హక్కుల సాధనలో పూర్తిగా విఫలమైందని ఐఎన్ టియుసి ఆర్ జి త్రీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్ జి త్రీ ఓసీపీ2 లో నిర్వహించిన గేట్ మీటింగ్ లో ఐఎన్టీయూసి ఆర్ జి త్రీ ఏపీఏ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ పూర్తిగా విఫలమైందని, రెండు సంవత్సరాల తర్వాత కార్మికుల వద్దకు వచ్చి "సేవ్ సింగరేణి పోరు జాత" అంటూ కల్లబొల్లి మాటలతో మోసం చేయాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు.గతంలో టీబీజీకేఎస్ హయాంలో సింగరేణి మెడికల్ బోర్డులో అవినీతి జరిగిందని, కొన్ని సంఘాలు ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో బోర్డు నిలిచిపోయిందన్నారు.

# శ్రీరామనవమి ఉత్సవాలలో శ్రీ సత్యసాయి భజన మండలి సేవలు

**రామగిరి ప్రభాతవార్త:** రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని సెంటనరీ కాలనీ శ్రీ కోదండరామాలయం ఆవరణలో శుక్రవారం ఘనంగా జరిగిన శ్రీరామనవమి పర్వదిన వేడుక సీతారాముల కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన అశేషభక్తజన అవసరార్థ సేవకోసం కల్వచర్ల శ్రీ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఉచిత పాదరక్షల శిబిరం నిర్వహిం చారు. కల్వచర్ల శ్రీసత్యసాయి భజన మండలి కన్వీనర్ నూక రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరం ఆలయ కమిటీ చైర్మన్ మరియు లద్నాపూర్ సర్పంచ్ వనం రాంచందర్ రావు, సింగరేణి ఆర్ జి 3, జిఎం సుంకర మధుసూదన్, అడ్రియాలా ప్రాజెక్టు జిఎం, కొలిపాక నాగేశ్వర్ రావు, ఆర్ జి 3 ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, శ్రీసత్య సాయి చిత్రపటానికి పూలమాలవేసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సం దర్భంగా సత్యసాయి భజన మండలి వారి సేవను గుర్తించి ఆలయ కమిటీ, మరియు భక్తులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్య సాయి సమితి సభ్యులు కాంటెవాడ బుగ్గాజీ, జి.రాజయ్య, బూర్ల ఎల్లయ్య, మదనయ్య, కనకమ్మ, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఆస్తి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

**-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

ధర్మపురి,ప్రభాతవార్త

ధర్మపురి మున్సిపల్ కార్యాలయానికి స్థానికులు చెల్లించాల్సిన ఆస్తి పన్ను తో పాటు ఇతర పెండింగ్ బిల్లులను వసూలు చేసే విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ స్థానిక మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పెండింగ్ బిల్లులు,ఆస్తి పన్ను వసూళ్లపై మున్సిపల్ అధికారులతో శుక్రవారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆస్తి పన్ను వసూళ్ల పురోగతిని పరిశీలించారు.మార్చి 31 లోపు బకాయి బిల్లుల వసూళ్లను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు.పన్ను బకాయిలున్న యజమానులకు వెంటనే నోటీసులు జారీ చేసి, ఈనెల చివరిలోపు వసూళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలని, అయినప్పటికీ పన్ను చెల్లించకుంటే వారి నల్ల కనెక్షన్లను తొలగించాలని ఆదేశించారు.మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో పారిశుధ్య



కార్యక్రమాలను చేపట్టాలని,మౌలిక వసతుల కల్పన విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. పట్టణ ప్రజలు స్పందించి తమ పెండింగ్ లో ఉన్న పన్నులను త్వరగా చెల్లించి పట్టణ అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ తిరుపతి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ధర్మపురి,ప్రభాతవార్త:



మున్నూరు కాపు సంఘం దినోత్సవంతో పాటు శ్రీరామనవమి సందర్భంగా ధర్మపురి పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానికంగా పలు వీధుల్లో మున్నూరు కాపు సంఘం సభ్యులు బైక్ల పై ర్యాలీగా వెళ్లారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం పట్టణ శాఖ అధ్యక్షులు చిపిరిశెట్టి రాజేష్ మాట్లాడుతూ మున్నూరు కాపులందరూ ఐకమత్యంగా మెదులుతూ, శ్రీరాముడి పట్ల భక్తి భావం కలిగి ఉండాలని సూచించారు. అలాగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలకవర్గ కమిటీ,మార్కెట్ కమిటీ ఛైర్మన్ల నియామకంలో కాపు కులస్తులకు అవకాశం ఇవ్వాలని కోరుతూ,తమ కుల సంఘ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు పత్రం అందించారు.

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

## భక్తులకు ఇబ్బంది కలుగకుండా విస్తృత ఏర్పాట్లు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆలయాలు భక్తి పరవశంతో నిండిపో యాయి. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవాలను కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు.మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల ఆలయాలలో శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా



నిర్వహించగా, పట్టు వస్త్రాలు, తలంబ్రాలు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో సమర్పించి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయంలో జరిగిన వేడుకల్లో ఆలయ కమిటీ చైర్మన్ అనంతుల భూమయ్య, ధర్మపురి సిఐ రామ నరసింహారెడ్డి, గొల్లపల్లి ఎస్సై ఎం. కృష్ణసాగర్ రెడ్డి దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గొల్లపల్లి సర్పంచ్ నల్ల నీరజ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయం గుట్టపైకి వెళ్లేందుకు వాహన సౌకర్యం ఏర్పాటు చేశారు. మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి సీతారాముల కళ్యాణాన్ని దర్శించుకున్నారు. కార్యక్రమాన్ని అందరికీ సులభంగా వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్ కూడా ఏర్పాటు చేయడం విశేషం.కళ్యాణ మహో త్సవం అనం తరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లక్కీ డ్రా కార్యక్రమం నిర్వహించగా, భక్తు లకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఇదే సందర్భంగా రాఘవపట్నం గ్రామంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణంలో గంగదేవిపల్లి గ్రామ సర్పంచ్ కొలకాని జలందర్ శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంతుల ఉత్సవ విగ్రహాలను అందజే యగా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ఆలయ కమిటీ అనంతుల భూమయ్య,చిలువకోడూర్ దాసరి తిరుపతి గౌడ్, భీమాజుపల్లి బొమ్మన కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయడానికి విశేషంగా కృషి చేశారు.

## రెండోసారి అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికలలో విజయం సాధించిన అడ్వకేట్ గడ్డం లింగారెడ్డి

ఎండపల్లి ప్రభాత వార్త:



ధర్మపురి నియోజకవర్గ ధర్మారం మండలంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నంది మేడారంలో ఎన్నికల అధికారి భీమరపు సంపత్ కుమార్, ఆధ్వర్యంలో నిర్వహించబడిన అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం కోర్టు ఆవరణలో నిర్వహించగా అభ్యర్థులుగా గడ్డం లింగారెడ్డి, నారా అశోక్, పై న్యాయవాది గడ్డం లింగా రెడ్డి, ఘనంగా విజయం సాధించాడు, ఈ ఎన్నికలలో రెండోసారి అధ్యక్షుని గా విజయం సాధించగా, కొత్తపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గుర్రాల శ్రావణ్ రెడ్డి, మాజీ రామాలయ చైర్మన్ గూడా రాజు, తిగుళ్ల అమృత్ రెడ్డి, జి రెడ్డి మహేందర్ రెడ్డి, తూర్పు శ్రీనివాస్ రెడ్డి, సత్తిరెడ్డి, అట్ల బబుల్ రెడ్డి, ఆధ్వర్యంలో అధ్యక్షులు అడ్వకేట్ గడ్డం లింగారెడ్డిని సాలువతో సన్మానించడం జరిగినది, అనంతరం శుభాకాంక్షలు తెలిపినారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు వడపప్పు, బెల్లం పానకం పంపిణీ

శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో భక్తులకు చల్లని ప్రసాదాలు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ పెరిగిద్ద హనుమాన్ ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. ఈ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ వాసవి వనిత క్లబ్, వాసవి క్లబ్ సభ్యులు భక్తులకు శ్రీరామనవమి ప్రత్యేక ప్రసాదాలైన వడపప్పు (నానబెట్టిన పెసరపప్పు), బెల్లం పానకం పంపిణీ చేశారు. వేసవి కాలంలో శరీరానికి చల్లదనాన్ని అందించే ఈ ప్రసాదాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిర్వాహకులు తెలిపారు.బెల్లం, నీరు, యాలకుల పొడి, మిర్యాల పొడి, సొంటితో పానకం తయారు చేయగా, నానబెట్టిన పెసరపప్పుతో వడపప్పును సిద్ధం చేశారు. ఈ నైవేద్యాలు శ్రీ సీతారామచంద్రునికి అత్యంత ప్రీతికరమైనవిగా భావించబడుతున్నాయి. భక్తులకు వీటిని అందించడం ద్వారా శక్తి, ఆరోగ్యం కలుగుతాయని విశ్వాసం వ్యక్తమైంది.ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్, వాసవి క్లబ్ సభ్యులతో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:



మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో సీతారామ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది ఇందులో భాగంగా ఆయా గ్రామాలలో ఉన్న రామాలయాలను శోభాయ మానంగా అలంకరించారు మీర్జంపేట్ గ్రామాల్లో శ్రీ.రామ నవమి మహోత్సవని పురస్కరించుకొని శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు ఈ కార్యక్రమంలో గొప్పగాని సారయ్య గౌడ్, గజవే న సదయ్య,మార్కెట్ చైర్మన్,రాండి తిరుపతి రెడ్డి, , ఎండీ మునీర్, బంగారు రమేష్, దేవందర్, పోచాల సదానందం,పలు గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు...

## భీమన్నను దర్శించుకున్న మంత్రి పొన్నం

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలోకి చేరుకున్న మంత్రి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించగా, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం ఆశీర్వచన మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. మంత్రిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శాలువాతో సత్కరించారు.



## మెడికల్ బోర్డుల నిలిపివేతపై సింగరేణిలో ఆందోళనలు

కార్మికులను మోసం చేస్తున్న ప్రభుత్వం

సంఘాల వైఖరి నిరసనకు దారి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో మెడికల్ బోర్డుల నిర్వహణ నిలిచిపోవడంతో కార్మికుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. మెడికల్ బోర్డులను క్రమం తప్పకుండా నిర్వహించకుండా అనారోగ్యంతో ఉన్న కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు ముందు జరిగిన 13 వేల నియామకాలపై అవకతవకలు జరిగాయని చెప్పడం



హాస్యాస్పదమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం 1900 నియామకాలు మాత్రమే జరిగాయని, వాటిపైనా గత రెండేళ్లుగా విజిలెన్స్, ఏసీబీ విచారణలు కొనసాగుతున్నాయని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులను మెడికల్ బోర్డుకు పిలవకుండా, బోర్డుల నిర్వహణను ఉద్దేశపూర్వకంగా నిలిపివేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నెలకు మూడు మెడికల్ బోర్డులు నిర్వహిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు మాట తప్పిందని విమర్శించారు.సింగరేణి వ్యాప్తంగా సుమారు 2000 మంది కార్మికులు అనారోగ్యంతో బాధపడుతూ, మెడికల్ బోర్డు కోసం ఏడాది కాలంగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. మార్చి 28న అన్ని గనులు, విభాగాల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసనలుమార్చి 30న అన్ని ఏరియాల్లో జీఎం కార్యాలయాల ముందు భారీ ఆందోళనలుఈ కార్యక్రమాల్లో సింగరేణి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సంఘం నాయకులు కోరారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం

- వేలాది మంది హాజరైన భక్తులు
- ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:





శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ధర్మపురి క్షేత్రం తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సీతారాముల కళ్యాణోత్సవ కార్యక్రమాలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రాంగణంలో గల శేషప్ప కళావేదికపై సీతారాముల ఉత్సవమూర్తులను ఆసీనులను చేసి పూల మాలతో అలంకరించారు. అనంతరం అర్చకులు, వేద పండితులు వేదమంత్రోత్సవాలతో స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే స్థానిక లక్ష్మీ నరసింహా కాలనీ తో పాటు మండలంలోని తిమ్మాపూర్, దమ్మన్నపేట, దొంతాపూర్, నక్కల పేట, తీగల ధర్మారం గ్రామాల్లోని దేవాలయాలలో సీతారాముల కల్యాణోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని హనుమాన్ దీక్షాపరులతోపాటు, సాధారణ భక్తులు పలు వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. తదుపరి కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించి, భక్తులకు అన్నదానం చేశారు. రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లక్ష్మీనరసింహ కాలనీ తో పాటు తీగల ధర్మారం, దొంతపూర్ గ్రామాల్లో నిర్వహించిన కళ్యాణోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు పాల్గొని సీతారాముల కళ్యాణం ఉత్సవాన్ని తిలకించగా, ఉదయం నుండి రాత్రి వరకు రామాలయాల్లో భక్తుల సందడి కనిపించింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేటీఆర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



సిరిసిల్ల పట్టణంలో ని పోస్ట్ ఆఫీస్ ఏరియాలోని సీతారామ ఆలయంలో సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా శుక్రవారం నిర్వహించారు. సీతారామ కళ్యాణ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ హాజరయ్యారు. వేద బ్రాహ్మణుల మంత్రంతో కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ ఆంజనేయ స్వామి ఆలయం, పద్మనగర్ ఆంజనేయ స్వామి ఆలయం, నెహ్రూ నగర్ ఆలయాలలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, 13వ వార్డు కౌన్సిలర్ బుర్ర నారాయణ, పోకల వేణు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల సిగ్గుపడేలా 'నాలా' కబ్జా

- కాలువపై 'కలర్' ఫుల్ మినీ బార్!
- మున్సిపల్ సాక్షిగా 'జనతా' దందా..
- నిబంధనలు మడతపెట్టి నిర్మాణం!
- అధికారుల నిరక్ష్యం .. నాలాలో 'మందు' చుక్కలు!
- వరదొస్తే పట్టణం మునగాల్సిందేనా?
- కబ్జాదారులకు మున్సిపల్ శాఖ రెడ్ కార్పెట్!

సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త:






రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భూ అక్రమార్కుల ఆగడాలు పరాకాష్టకు చేరాయి. సామాన్యుడు సెంటు భూమి ఆక్రమిస్తే జేసీబీలతో విరుచుకుపడే మున్సిపల్ యంత్రాంగం, బడా బాబులు ఏకంగా నాలాను (మురికి కాలువ )మింగేస్తుంటే 'గాఢ నిద్ర'లో మునిగిపోయింది. పట్టణ ప్రజల గొంతు కోస్తూ, భవిష్యత్తులో వరద ముప్పు పొంచి ఉందని తెలిసినా.. కాలువ స్థలంలో వెలుస్తున్న 'జనతా బార్' నిర్మాణాన్ని అడ్డుకోకపోవడం వెనుక భారీ స్కామ్ ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణ నడిబొడ్డున గోపాలనగర్ లో ఉన్న ప్రధాన మురికి కాలువపై పై సిమెంట్ బిళ్ళలు వేసి షెడ్ నిర్మించి దాని ఉనికిని కాగితాల్లో సైతం లేకుండా చేసే కుట్ర జరుగుతోంది. పెద్ద మురికి కాలువ పై స్లాబులు వేసి జనతా బార్ ఏర్పాటు చేసిన అటు టౌన్ ప్లానింగ్ విభాగం కానీ, ఇటు మున్సిపల్ కమిషనర్ కానీ స్పందించక పోవడం గమనార్హం. పైస్థాయి ఒత్తిడి ఉందా? లేక పైసల కక్కుర్తి ఉందా?అని స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. గతంలో వర్షాలు కురిసినప్పుడు సిరిసిల్ల లోతట్టు ప్రాంతాలు జలమయమై జనం విలవిల్లాడిన ఘటనలు మరువకముందే, ఇలాంటి ఆక్రమణలు జరగడం విస్మయం కలిగిస్తోంది. ఈ నాలా మూసుకుపోతే వచ్చే వర్షాకాలంలో పట్టణం సగం నీళ్లలో మునగడం ఖాయమని పలువురు హెచ్చరిస్తున్నారు. కేవలం ఒక బార్ యజమాని లాభం కోసం వేలాది మంది ప్రజల ప్రాణాలను, ఆస్తులను పణంగా పెడుతున్న అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి, నాలాను పునరుద్ధరించకపోతే పట్టణ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున మున్సిపల్ ఆఫీసును ముట్టడిస్తామని ప్రతిపక్షాలు మరియు ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి ఈ 'మందు' దందాను, 'కబ్జా' బాగోతాన్ని అరికట్టాలని కోరుతున్నారు.

# ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం

వేలాదిగా తరలివచ్చిన భక్తులు దర్శనం

చలువ పందిళ్లు, కూలర్లతో భక్తులకు సౌకర్యాలు



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** శ్రీరామ నవమి సందర్భంగా సుల్తానాబాద్ లోని పెరిగిద్ద హనుమాన్ దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా, నయనానందదాయకంగా నిర్వహించారు. అనాదిగా వస్తున్న ఆనవాయితీ ప్రకారం మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం నుండి సీతారామ లక్ష్మణ ఆంజనేయ సమేత ఉత్సవ విగ్రహాలను ఘనంగా ఊరేగింపుగా తీసుకువెళ్లి స్థానిక పెరుగిద్దె హనుమాన్ దేవాలయానికి శోభాయాత్రగా చేర్చారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆరుబయట ముత్యాల పెళ్లి పందిరిలో వేదమంత్రాల నడుమ వేదపండితులు శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కమనీయంగా, రమణీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ దంపతులు, దేవాలయ చైర్మన్ ఆకుల రామేశ్వర్ రెడ్డి దంపతులు, శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం చైర్మన్ పల్లా మురళీధర్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అలాగే పలువురు భక్తులు సీతమ్మవారికి బంగారు ఆభరణాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించగా, భక్తులు జిలకర బెల్లం, అక్షింతలు, ఒడిబియ్యం సమర్పించి భక్తి శ్రద్ధలు చాటుకున్నారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు కళ్యాణాన్ని దర్శించుకుని పులకించారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయ ప్రాంగణాల్లో చలువ పందిళ్లు ఏర్పాటు చేసి, కూలర్ల ద్వారా భక్తులకు సౌకర్యాలు కల్పించారు. సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై చంద్రకుమార్ పోలీస్ బందోబస్తు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, ఆయా దేవాలయాల చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, పాలకవర్గ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలందించారు.

# పరికరాల ప్రతిపాదనల్లో డాక్టర్ల నిరక్ష్యం?

- ఎక్విప్మెంట్ లేదని ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్
- ప్రతి డాక్టర్‌కు ఒక్కో ప్రైవేట్ ఆసుపత్రి?
- కలెక్టర్ తనిఖీతో బయటపడిన లోపాలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం జనరల్ ఆసుపత్రిలో పరికరాల కొరత కేవలం వనరుల సమస్యే కాకుండా, వైద్యుల నిరక్ష్యానికి కూడా నిదర్శనమనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అవసరమైన వైద్య పరికరాల ప్రతిపాదనలు సమయానికి సమర్పించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు, రోగులు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మిక తనిఖీ సందర్భంగా వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించడం, ఆసుపత్రి నిర్వహణలో ఉన్న లోపాలను బహిర్గతం చేసినట్లైంది. ఆసుపత్రిలో అవుట్ పేషెంట్ విభాగం నుంచి క్రిటికల్ కేర్ సెంటర్ వరకు పలు విభాగాలను పరిశీలించిన కలెక్టర్, ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ వంటి కీలక సేవల్లో కొరతలను గుర్తించినట్లు సమాచారం. ఈ పరికరాల అవసరం చాలా కాలంగా ఉన్నప్పటికీ, సంబంధిత విభాగాల వైద్యులు ముందస్తు ప్రణాళికలో విఫలమయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా రోగులు ప్రాథమిక పరీక్షల కోసం కూడా బయటకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా"ఎక్విప్మెంట్ లేదు" అనే కారణంతో రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కొంతమంది వైద్యులకు ఒక్కో ప్రైవేట్ ఆసుపత్రితో అనుబంధం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనివల్ల పేద రోగులు అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. ఎక్స్‌రే యంత్రాల కొరత కారణంగా సాధారణ పరీక్షలు కూడా ఆలస్యమవుతుండగా, అల్ట్రాసౌండ్ సేవలు పరిమితంగా ఉండటం వల్ల గర్భిణీలు, అత్యవసర రోగులు ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం. ఫిజియోథెరపీ విభాగంలో సిబ్బంది లేకపోవడంతో సేవలు దాదాపు నిలిచిపోయినట్టే ఉందని తెలిసింది. ఇలాంటి పరిస్థితులు నెలలుగా కొనసాగుతున్నా, సంబంధిత వైద్యులు సమస్యలపై ఉన్నతాధికారులకు స్పష్టమైన ప్రతిపాదనలు పంపలేదనే విమర్శలు ఉన్నాయి. వైద్యులు సమయానికి విధులకు హాజరుకాకపోవడం, రోగులతో సరైన వ్యవహారం లేకపోవడం వంటి అంశాలపై కూడా కలెక్టర్ సూచనలు చేయాల్సిన పరిస్థితి రావడం గమనార్హం. నూతన భవనంలో సౌకర్యాలు ఉన్నప్పటికీ, సరైన వినియోగం లేకపోవడం వల్ల ప్రజలకు ఆశించిన ప్రయోజనం అందడం లేదని తెలుస్తోంది. సదరం విభాగంలో కొంత మెరుగైన పరిస్థితి ఉన్నప్పటికీ, మొత్తం ఆసుపత్రి వ్యవస్థలో సమన్వయం లోపం స్పష్టంగా కనిపిస్తున్నదని స్థానిక వర్గాలు అంటున్నాయి. పరికరాల కొరతపై కలెక్టర్ స్వయంగా జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి రావడం, వైద్యుల పనితీరుపై అనుమానాలను మరింత బలపరుస్తోంది. ఇప్పటికైనా వైద్యులు, అధికారులు అప్రమత్తమై అవసరమైన పరికరాల ప్రతిపాదనలు సమర్పించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నది ప్రజల డిమాండ్‌గా మారింది. లేదంటే ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజల నమ్మకం మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

## రాములోరి కళ్యాణానికి ఉడత భక్తిగా సేవలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



శ్రీ రామ నవమి సందర్భంగా భక్తుల దాహార్తిని తీర్చేందుకు గోదావరిఖని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విశేష సేవలు అందించింది. గత 25 సంవత్సరాలుగా నిర్విరామంగా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది కూడా మజ్జిగ, బెల్లం పానకం, పులిహోర ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.ఎండ తీవ్రత మధ్య రాములోరి కళ్యాణోత్సవానికి తరలివచ్చిన భక్తులకు ఈ సేవలు ఉపశమనం కలిగించాయి. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఏర్పాట్లు చేసి, భక్తులకు ఆతిథ్యం అందించారు.ఈ సందర్భంగా గోదావరిఖని ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ భక్తులకు మజ్జిగ పంపిణీ చేయడం ఎంతో సంతోషదాయకమని, సమాజానికి ఆదర్శంగా నిలిచే కార్యక్రమమని కొనియాడారు. కార్యక్రమం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ అసోసియేషన్ సభ్యులను అభినందించారు.ఈ సేవా కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి భాస్కర్, ప్రధాన కార్యదర్శి శనిగరపు మల్లేష్, కోశాధికారి బండారి ప్రసాద్‌తో పాటు కోడిపల్లి వాసురావు, గట్టు భీష్మ కుమార్ గౌడ్, రామగిరి శ్రీనివాస్, మునుకుంట్ల శ్రీనివాస్, బిసాడి శివప్రసాద్, ఆరెల్లి శ్రీధర్ గౌడ్, తోగటి శ్రీధర్, రాగుల రాము, గూడేలి శ్రీనివాస్, రుద్రారపు మోహన్, చిప్ప కుమారస్వామి, గడమల్ల రఘు, పల్లె కుమార్, మోర విక్రమ్, గౌడ రమేష్, శివకుమార్, సురేష్ బాబు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్ర పట్టాభిషేకం కోసం ఎదురుచూపులు

వాళ్ళ హరీష్ రెడ్డి

గోదావరిఖని ,ప్రభాతవార్త:



శ్రీరామ నవమి సందర్భంగా రామగుండం నియోజకవర్గంలో భక్తులకు ఉపశమనం కలిగించేలా ఉచిత మజ్జిగ, చలివేంద్ర కేంద్రాలను ప్రారంభించినట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి తెలిపారు. వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం పలు ప్రాంతాల్లో భక్తుల ఆదరణ పొందింది.ఎనిమిదవ కాలనీ, గోదావరిఖని కోదండ రామాలయం, గంగానగర్ చంద్రశేఖర్ నగర్, ఐబీ కాలనీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాల్లో భక్తులకు మజ్జిగ, అన్నప్రసాదం పంపిణీ చేశారు. సీతారామ కళ్యాణోత్సవానికి భారీగా తరలివచ్చే భక్తులకు దాహార్తి తీర్చడమే లక్ష్యంగా ఈ సేవలు అందిస్తున్నట్లు హరీష్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో ప్రజలు మార్పు కోసం ఎదురుచూస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన రావాలని ఆకాంక్షించారు. కార్యకర్తలు వానరసేనలా కృషి చేసి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అలాగే రైతులకు లాభసాటి వ్యవసాయం కలగాలని, ప్రజల కోరికలు నెరవేరాలని సీతారామాంజనేయ స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ముస్లిం సోదరులు కూడా పెద్ద ఎత్తున పాల్గొనడం గంగాజమున తహజీబ్‌కు నిదర్శనమని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యురాలు తస్లీం బాను, జాహిద్ పాషా, అక్బర్, అబ్దుల్ కదీర్, తహసీన్, మొయిన్ రాజ్ మహమ్మద్, పొలాడి శ్రీనివాస్ రావు, వంశీ కృష్ణ, కొండా సురేశ్, బొబ్బిలి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐబీ కాలనీలో సీతారాముల కళ్యాణం

గోదావరిఖని, ప్రభాతవార్త:



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక ఐబీ కాలనీలోని శ్రీ విఘ్నేశ్వర భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకలను అర్చన – సంతోష్ రావు అంబటి దంపతులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో హాజరై భక్తి పారవశ్యంలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని దర్శించుకున్నారు. వేదమంత్రాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు భాస్కర్ శర్మ సంప్రదాయబద్ధంగా కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం మహిళలు కోలాటాలతో కాలనీలో పల్లకి సేవను ఘనంగా నిర్వహించగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పీచర శ్రీనివాస్ రావు, నరేష్, ప్రభాకర్ రావు, సంపత్ రెడ్డి, కొండల్ రెడ్డి, రమేష్, డా. జగన్ మోహన్ రావు, డా. శ్రీను, జగన్, కృష్ణమూర్తి, పి. తిరుపతి రెడ్డి, కార్పొరేటర్లు గడ్డం రామాదేవి – శ్రీనివాస్, వేగోలపు రామాదేవి – శ్రీనివాస్, వడ్లూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

స్వామి వారి కళ్యాణం లో ఎమ్మెల్యే సతీమణి

ఒడెల, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లాలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించినారు ఈ సందర్భంగా ఆలయ లాంచనాలతో స్వామివారి కళ్యాణానికి ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య దంపతులు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సతీమణి పావని తోపాటు వారి కుటుంబ సభ్యులు, స్థానిక సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ దంపతులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి దంపతులు, డైరెక్టర్లు ఆలయ అధికారులు పట్టు వస్త్రాలు తలంబ్రాలు అందజేసినారు వేద పండితులు అరుట్ల శ్రీనివాస చార్యులు, ఆరుట్ల నరసింహచార్యులు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని కనుల పండుగ గా తిలకించి స్వామివారి కృపకు పాత్రులైనారు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించినారు స్వామివారి కల్యాణానికి వచ్చిన భక్తులకు ఓదెల గ్రామస్తులైన తాళ్ల ఉమా రవి దంపతులు అన్న ప్రసన్న కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా అన్న ప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించిన తాళ్ల ఉమా రవి ని ఆలయ చైర్మన్ మొండయ్య, ఆలయ అధికారులు అభినందించినారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, ధర్మకర్తలు తీర్థాల రాజా రామ్, కట్కూరి సమ్మిరెడ్డి ,జన్నిగ కొమురయ్య, సామల యమున,ఈరవేణి రవి కుమార్ ,ఉప్పుల శ్రావణ్ కుమార్, గంట రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్, కొమిరె సర్పంచ్ గోలి లింగారెడ్డి, నాయకులు బోడకుంట చిన్నస్వామి, కంకణాల భాస్కర్ రెడ్డి, రాపర్తి మల్లేష్, తీర్థాల వీరయ్య వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాముని సేవలో రామ్ సేన యూత్

### భక్తుల దాహార్తిని తీరుస్తూ ఆదర్శం!....

**బీర్ పూర్ ప్రభాత వార్త :**జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని తుంగూరు గ్రామ వీధులన్నీ ఖిశ్రీరామ ఖి నామస్మరణతో మారుమోగాయి. శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించబడింది. కళ్యాణం కమనీయం రామచంద్రుని వైభోగం అన్నట్టుగా సాగిన ఈ ఆధ్యాత్మిక వేడుకను వీక్షి ంచేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు.ఎండ వేడిని మరిపించిన రామ్ సేన యూత్ చల్లని సేవ దాహార్తిని తీర్చి న సేవా స్ఫూర్తి.వేసవి భానుడు భగభగమంటున్నా, భక్తుల భక్తి ముందు ఆ వేడి తలవంచింది. అయితే, సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తుల దాహార్తిని తీర్చేందుకు తుంగూరు గ్రామ ఖిరామ్ సేన యూత్ఖి సభ్యులు చూపిన సేవా దృక్పథం అందరినీ ఆకట్టుకుంది. "జన సేవయే జనార్ధన సేవ" అన్న సూక్తిని నిజం చేస్తూ, మండుటెండలో అలసిపోయిన భక్తులకు చల్లని మంచినీటిని అందిస్తూ వారు అండగా నిలిచారు. శ్రీ రామ కార్యమే.. మా భాగ్యం! రాముని సేవలో భాగస్వాములు కావటం మా పూర్వజన్మ సుకృతం, సకల గుణాభిరాముడైన ఆ స్వామి కార్యంలో సేవ చేయడం మాకు అనిర్వచనీయమైన తృప్తినిస్తుందని యూత్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా రామ్ సేన యువత మాట్లాడుతూ"శ్రీరాముడు ఆదర్శ పురుషుడు. ఆ స్వామి సేవలో పాలుపంచుకోవడం మాకు దక్కిన గొప్ప గౌరవం. కేవలం పండుగ రోజే కాకుండా, గ్రామంలో ఏ కష్టం వచ్చినా, ఏ శుభకార్యం జరిగినా రామ్ సేన యూత్ ఎప్పుడూ ముందుంటుందనీ భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా గ్రామాభివృద్ధికి తోడ్పడతాం." అని తెలిపారు.

## కన్నుల పండగ గా శ్రీ సీతారాముల కళ్యాణం

ఒదెల,ప్రభాతవార్త.

ఓదెల మండల కేంద్రంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి గ్రామపంచాయతీ కార్యాలయం నుండి గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులతో కలిసి డప్పు చప్పులతో సోన్నాయి వాయిద్యాల మధ్య మంగళ హారతులతో స్వామివారి కల్యాణానికి పట్టు వస్త్రాలు తలంబ్రాలతో రామాలయానికి చేరుకొని స్వామివారికి అందజేసినారు వేద పండితులు సాయి శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తులు అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ దంపతులు ఉప సర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్ వార్డు సభ్యులు రాచర్ల అశోక్, దూలం సదానందం, చింతం విజయ కుమారస్వామి, తోట ఉమామహేశ్వరి , పెండం లక్ష్మి ఓదెలు, కొండ్ర లక్ష్మణ్, అప్పని తిరుపతి, గొర్ల శ్రీనివాస్, బుద్దే తిరుమల రవి, చింతం తిరుపతి, ముద్దసాని కిరణ్, రాపల్లి రాజయ్య, సిరిగిరి ఎల్లమ్మ రాజారాం, మాజీ ఉపసర్పంచ్ తీర్థాల కుమార్, స్వామివారి భక్త మండలి, భక్తులు గ్రామ పెద్దలు,గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రామాలయాల్లో పట్టు వస్త్రాల సమర్పణ

**జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:**శ్రీరామ నవమి సందర్భంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జిల్లాలోని పలు రామాలయాల్లో పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం, వితరణ సహాయం కార్యక్రమాలు కూడా చేపట్టారు.మల్లాపూర్ మండలంలోని వాల్గొండ రామాలయం, జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంప్ విద్యానగర్ రామాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, టెంపుల్ కమిటీ చైర్మన్, సభ్యులకు పట్టు వస్త్రాలను జాగృతి నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు రాజేందర్ రావు, నక్కల నరేందర్, బేతి శ్రీధర్, రౌట్ల రాజేష్, పులి రవి, జెమున, సుమన ,అజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక ఆర్యవైశ్య కుటుంబం ఆధ్వర్యంలో అన్నదానండాక్టర్. శ్రీనివాస్, నాగరత్నల ఔధార్యం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త** జగిత్యాల ఆధ్యాత్మిక ఆర్యవైశ్య



కుటుంబం ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్. రాచకొండ శ్రీనివాస్ డాక్టర్.నాగరత్న దంపతుల సౌజన్యంతో అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్ హాజరై అన్నదానం ప్రారంభించారు. వాసవి మాత జన్మ నక్షత్రం తో పాటు శ్రీరామ నవమి శుభదినం రెండూ ఒకే రోజు రావడం ఈ సందర్భంగా 300 మందికి దాతల సహకారంతో అన్నదానం చేశామని ఆధ్యాత్మిక కుటుంబం నిర్వాహకులు సూర శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బాసెట్టి ప్రభాకర్, యాంసాని శ్రీనివాస్, ఎలిమిల్ల సాగర్, జిల్లా ప్రకాష్, ర్నాయచు హరీష్, గుడిసె భద్రయ్య, మోటూరు సంపత్,మంచాల లచ్చన్న, కట్కూరి చంద్రమోళి, అశోక్, సత్తన్న, సంపత్, రమేష్, కృష్ణ, శ్రీనివాస్, మహేష్, సూర్య ప్రకాష్, సభ్యులు పాల్గొన్నారు

## రిటైర్డ్ లెక్చరర్ రమణయ్య మృతి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రముఖ చరిత్రకారుడు, రిటైర్డ్ లెక్చరర్ జైశెట్టి రమణయ్య అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .వెంట రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ,అడ్వకేట్ నరేందర్,తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ బీజేపీ అధ్యక్షులు కొక్కు గంగాధర్ తల్లి హన్మక్క మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణానికి చెందిన న్యాయవాది సర్వ గంగాధర్ తండ్రి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు ,నాయకులు సమీండ్ల శ్రీనివాస్,దామోదర్ రావు, క్యాదసు నాగయ్య,కత్రోజ్ గిరి, గిరిధర్,బడుగు రాజేందర్, ఉప్పరిరెడ్డి,క్రాంతి,తదితరులు ఉన్నారు.

## ముస్యాలలో ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం మొత్తం పచ్చని తోరణాలు, రంగురంగుల పూల అలంకరణలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించబడింది. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కళ్యాణ మండపం భక్తులను ఆకట్టుకునేలాతీర్చిదిద్దారు.వేద పండితులు వేద మంత్రాల ఘోషల మధ్య, సంప్రదాయ విధానాల ప్రకారం సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, హారతుల మధ్య కళ్యాణ కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక భావనలో ముంచెత్తింది.మహోత్సవానికి ముస్త్యాల గ్రామంలో భారీగా భక్తులు తరలివచ్చారు. మహిళలు, యువకులు, వృద్ధులు భక్తి భావంతో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నడిపెల్లి రాజేశ్వర్ రావు, జక్కుల యాదగిరి, మల్లారెడ్డి విజేందర్ రెడ్డి,సుందిల్ల సురేష్, బొడ్డుపల్లి రవీందర్,మచ్చ రవీందర్, కొండ్ర అంజయ్య, సుధామల రాజమౌళి, నూగురి వేణుగోపాల్, కొబ్బరి నేను రామచందర్రావు, కోమిరినేని శ్రీనివాసరావు, ముస్త్యాల సర్పంచ్ సుంకరి మహేందర్ ,ఉప సర్పంచ్ బేసినేని వినోద వార్డ్ సభ్యులు నీలం శ్రీనివాస్, గోసిక విజయ్ సుందిళ్ల శారద ,డేగ సందీప్, గోషిక నరసయ్య. గుమ్మడి మల్లయ్య, నడిపెల్లి ఉమామహేశ్వరరావు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం

నరసింహుల పేట మార్చి 27 ప్రభాతవార్త..

మండలంలోని నరసింహుల పేట రామన్నగూడెం పెద్దనాగారం స్టేజి పెద్ద నాగారం వంతడ ఫల గ్రామంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా ఆలయంలో సీతారామ కళ్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో కల్యాణోత్సవం అనంతరం స్వామివారి ఊరేగింపుగా పురవీధుల్లోకి వాడవాడనా డీజే ఆటపాటలతో స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సురేష్ అర్చకులు కుమారస్వామి దేవేందర్ శర్మ నిర్వాకులు నవీన్ రమేష్ వెంకట్ రెడ్డి వెంకటేశ్వర్లు జగదీశ్వర్ బిక్షం నరసయ్య ఉపేందర్ రామకృష్ణ శీను రామకృష్ణ వంశీ పాల్గొన్నారు.

## హిందూ ముస్లీం బాయి .. బాయి

నరసింహుల పేట మార్చి 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శుక్రవారం సీతారామ కళ్యాణ వేడుకల అనంతరం ఏర్పాటుచేసిన స్వామివారి పూరవీధుల్లోకి తీసుకొస్తున్న క్రమంలో స్థానిక చౌరస్తాలోమత సామరస్యానికి ప్రతీకగా నర్సింహులపేట మండల కేంద్రంలో శ్రీ సీతారాముల కళ్యాణ రథోత్సవంలో హిందూ సోదరులతో కలిసి తమ ఐక్యతను చాటుకున్నారు ముస్లీం సోదరులు ఖాజా బాయ్,ఎస్ కే నయీం పాషా..

## పరకాల లో పన్నుల వసూళ్లు ముమ్మరం..

### గడువు దాటితే జరిమానా తప్పదు

### ఆస్తి పన్ను చెల్లింపునకు నాలుగు రోజులేముస్సిపల్ కమిషనర్ అంజయ్య

పరకాల మార్చి 27 (ప్రభాతవార్త )

ప్రస్తుత 202526 ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకోవడంతో పరకాల మున్సిపాలిటీ పరిధిలో పన్నుల వసూలు ప్రక్రియను ముమ్మరం చేసినట్లు మున్సిపల్ కమిషనర్ అంజయ్య తెలిపారు. కలెక్షన్ లక్ష్యాన్ని సకాలంలో చేరుకోవాలనే ఉద్దేశంతో పట్టణంలోని పలు వార్డుల్లో పన్నులు చెల్లించని వారికి నోటీసులు జారీ చేయడంతో పాటు, మొండి బకాయిదారుల ఆస్తులను సీజ్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.పట్టణ ప్రజలు తమకు సంబంధించిన ఆస్తి పన్ను, నీటి పన్ను, వ్యాపార పన్నులను ఈ నెల 31వ తేదీ గడువులోగా తప్పనిసరిగా చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించినప్పుడే కేంద్ర ప్రభుత్వం నుండి లభించే 15వ ఆర్థిక సంఘం నిధులు మున్సిపాలిటీకి అందుతాయని, లేనిపక్షంలో ఆ నిధులు నిలిచిపోయే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించి బాధ్యతగా పన్నులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.పట్టణంలో ట్రేడ్ లైసెన్సు లేకుండా వ్యాపారాలు చేసినా, నిర్ణీత ఫీజు చెల్లించి లైసెన్సు రెన్యూవల్ చేసుకోకున్నా తగిన చర్యలు తీసుకుంటామన్నారు . వివిధ కారణాల వల్ల ట్రేడ్ లైసెన్సు ఫీజు వసూలులో జరుగుతున్న జాప్యాన్ని నివారించడంతో పాటు వసూలును మెరుగుపరుస్తూ, క్షేత్రస్థాయిలో జరుగుతున్న లోపాలను అధిగమించి మరింత ఆదాయం వచ్చేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.పన్నుల వసూళ్లలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధుల్లో ఎవరైనా అలసత్వం ప్రదర్శిస్తే కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సేవాలాల్ మార్గం అనుసరించాలి

తొర్రూరు మార్చి 27 ప్రభాతవార్త

సంత్ సేవాలాల్ చూపిన మార్గం ప్రతి ఒక్కరూ అనుసరించాలని గోర్ సిక్ వాడి రాష్ట్ర సాహిత్య అధ్యక్షులు గుగులోతు రాము నాయక్ అన్నారు.మండలంలోని పెద్దమంగ్యా తండాలో సేవాలాల్ మహారాజ్ భోగ బండార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పెద్ద మంగ్యా తండా మాజీ సర్పంచ్ జాటోతు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజనులు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా రాము నాయక్ మాట్లాడుతూ లంబాడీల్లో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. ప్రజల మేలు కోసం ఆయన అనేక ఉద్యమాలు చేశారని, వీటిలో ఆర్థిక సంస్కరణలు,మత మార్పిడులను అరికట్టడం, క్షేత్రధర్మాన్ని రక్షి ంచడం వంటివి ప్రధానమైనవని గుర్తు చేశారు. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ, దేశమంతా సంచరిస్తూ, హితబోధ చేశారన్నారు.దేశమంతా ఛిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేశారన్నారు.గోర్ సిఖ్ వాడి ఫౌండేషన్ అధ్యక్షులు మల్సూర్ నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో నడవలన్నారు. .ఈ కార్యక్రమంలో గోర్ సిఖ్ వాడి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మాలోతు చిట్టిబాబు నాయక్, పూజారి జాటోతు టీకు నాయక్, జాటోత్ మోహన్,మాజీ సర్పంచ్ హపావత్ సురేష్ నాయక్, నాయకులు జాటోత్ రాజారాం, చిన్న మంగా నాయక్, దాసు నాయక్, మోతిలాల్, కాలు నాయక్, జాటోతు ధర్మ, మాలోత్ సంతోష్, వెంకన్న నాయక్, తుకారాం, విజయ్, గిరిజనులు రైతులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల హక్కుల సాధనలో గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ విఫలం

### ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి

రామగిరి ప్రభాతవార్త



సింగరేణి గుర్తింపు సంఘంగా ఏఐటియుసి కార్మికుల సమస్యల పరిష్కారం మరియు హక్కుల సాధనలో పూర్తిగా విఫలమైందని ఐఎన్ టియుసి ఆర్ జి త్రీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్ జి త్రీ ఓసీపీ2 లో నిర్వహించిన గేట్ మీటింగ్ లో ఐఎన్టీయూసి ఆర్ జి త్రీ !! ఏపీఏ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ పూర్తిగా విఫలమైందని, రెండు సంవత్సరాల తర్వాత కార్మికుల వద్దకు వచ్చి "సేవ్ సింగరేణి పోరు జాత" అంటూ కల్లబొల్లి మాటలతో మోసం చేయాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు.గతంలో టీబీజీకేఎస్ హయాంలో సింగరేణి మెడికల్ బోర్డులో అవినీతి జరిగిందని, కొన్ని సంఘాలు ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో బోర్డు నిలిచిపోయిందన్నారు. అప్పటి సీఎంవో ఇప్పటికీ కేసుల చుట్టూ తిరుగుతున్నారని, అవసరానికి మించి కార్మికులను అన్‌ఫిట్ చేయడంపై విచారణ కొనసాగుతోందని తెలిపారు. ఈ విషయంపై అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా మాట్లాడినట్లు పేర్కొన్నారు.మేము ప్రాతినిధ్య సంఘంగా మా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. స్ట్రక్చర్ కమిటీలో 90కి పైగా సమస్యలు ప్రస్తావించగా, వాటిలో సగానికి పైగా పరిష్కరించామని చెప్పారు. ముఖ్యంగా:కోల్ కారిడార్ రోడ్డువాటర్ పైప్‌లైన్ఓసీపీ2 మెయిన్ రోడ్జీఎం ఆఫీస్‌లో మహిళల కోసం క్రెచ్ సిహెచ్ పి వద్ద ప్రత్యేక రోడ్డు ఏ ఎల్ పి లో 60 వేల లీటర్ల వాటర్ ట్యాంక్మరుగుదొడ్లుఅన్ని మైన్స్‌లో మహిళా కార్మికులకు రెస్ట్ హాల్స్ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శులు ఎల్లంకి రామారావు, ఉయ్యాల కుమారస్వామి, మడ్డి రాజ్ కుమార్, బిక్ష నాయక్, చంద్రు మల్లయ్య, బ్రాంచ్ కమిటీ కార్యదర్శి సత్రం సమ్మయ్య, పిట్ సెక్రటరీలు రామిండ్ల మనోహర్, కేఎన్ చారి, నాయకులు బుద్దే సదానందం, దుండే రాజేందర్, కన్నం ఓదెలు, అబ్దుల్ ఖాసీం, సింగరబోయిన వెంకన్న, పిట్టల అంజయ్య, ధర్మేందర్, నెల్సన్ పాటిల్, కోడెం రమేష్, పడాల శ్రీనివాస్, కోటిలింగం తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి కౌన్సిలర్లు కృషి చేయాలి

తొర్రూరు మార్చి 27 ప్రభాతవార్త

పట్టణ అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన బేడ బుడగ జంగాల కౌన్సిలర్లు కృషి చేయాలని దళిత రత్న అవార్డు గ్రహీత, బేడ బుడగ జంగాల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తూర్పాటి పాండు అన్నారు.శ్రీరామాంజనేయ దళ్ ఆధ్వర్యంలో బేడ బుడగ జంగాల కౌన్సిలర్ల సన్మానం చేశారు. పట్టణంలోని బేడ (బుడగ) జంగాల కౌన్సిలర్లను శ్రీరామాంజనేయ దళ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జంగాల బజార్ బేడ (బుడగ) జంగాల కమిటీ హాల్ లో సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు పత్తి లక్ష్మణ్ అధ్యక్షత వహించారు.పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న బేడ బుడగ జంగాల కౌన్సిలర్లను ఈ సందర్భంగా శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. సన్మానం పొందిన వారిలో 3వ వార్డు కౌన్సిలర్ తూర్పాటి రవి,4వ వార్డు కౌన్సిలర్ పేర్ల జంపన్న,7వ వార్డు కౌన్సిలర్ మాడుగుల భవాని లత,8వ వార్డు కౌన్సిలర్ అల్లం శ్యామల శ్యామ్ 9వ వార్డు కౌన్సిలర్ కిన్నెర కవిత సతీష్ లను సన్మానం చేశారు. ఈ సందర్భంగా తూర్పాటి పాండు, పత్తి లక్ష్మణ్ మాట్లాడుతూ.బేడ (బుడగ) జంగం కుల బాంధవులు రాజకీయంగా, సామాజికంగా ఎదగడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని, కుల ఐక్యతను చాటిచెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ కార్యకర్తలు నేషనల్ జనరల్ సెక్రటరీ పేర్ల వీరస్వామి,నేషనల్ సలహాదారుడు కిన్నెర శ్రీనివాస్, నేషనల్ క్యాషియర్ కిన్నెర వెంకటేష్, పేర్ల శ్రీనాథ్, పేర్ల హుస్సేన్, నర్కుటి జంప, తూర్పాటి బిక్షం,బేడ (బుడగ) జంగాలు తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం..

**కమలాపూర్: ప్రభాతవార్త.**

కమలాపూర్ మండల వ్యాప్తంగా శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్స వ వేడుకలు అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. మండలంలోని గూడూరు గ్రామంలో, ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోని మండప కళ్యాణ వేదికపై గ్రామంలో మొట్టమొదటిసారిగా గ్రామస్తులందరి సహాయ సహకారాలతో, శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం జరిపించారు. కళ్యాణ మహోత్స వమునకు పాక మమత రాజు, పాక పల్లవి దేవరాజు, దంపతులు వారి కుటుంబం తరఫున స్వామి, అమ్మవారలకు, పుస్తెలు, మట్టెలు, పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కళ్యాణం వీక్షి ంచారు. రాములోరి కల్యాణంలో భాగంగా... ముహూర్త లగ్నం సమయంలో సీతారాముల తలలపై జీలకర్ర, బెల్లం ఉంచారు. శ్రీరామదాసు చేయించిన మూడు తాళిబొట్లు ఉన్న మంగళసూత్రానికి పూజలు నిర్వహించి... మూడు బొట్లు ఉన్న తాళిని సీతమ్మ వారి మెడలో కట్టడంతో కల్యాణ వేడుక ముగిసింది. కళ్యాణ మండపంలో పండితులు విజయ్ కుమార్, పవన్, రవి, సంపత్, లు శాస్త్రోక్తంగా సీతారాముల కల్యాణ మహోత్స వం నిర్వహించారు. ఇక, రాములోరి కల్యాణం వీక్షి ంచేందుకు గ్రామ సర్పంచ్ వనజ కళాధర్, గ్రామ పాలకవర్గం, వేలాదిమంది భక్తులు, ప్రముఖులు పాల్గొని స్వామి, అమ్మ వారలను దర్శించుకున్నారు. మహిళలు అమ్మవారికి వోడి బియ్యాన్ని సమర్పించారు. అనంతరం భక్తులు స్వామి అమ్మ వారలను దర్శించుకున్నారు. శ్రీ సీతారాముల నామస్మరణతో ఆలయమంతా మారుమోగింది. అనంతరం భక్తులకు కళ్యాణ అక్షతలను, తీర్థప్రసాదాలు, ఆలయ నిర్వాహకులు వితరణ చేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం గ్రామ గీతా పారిశ్రామిక యువజన సంఘం సభ్యులు, ఇతర సభ్యులు అందరూ కలిసిఅన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం గ్రామంలో వీధి వీధిన సీతారాముల ను పల్లకిలో ఊరేగించారు. గ్రామంలోనీ మహిళలు భక్తులు మంగళహారతిలతో స్వామివారిని దర్శించుకున్నారు. "శ్రీరామ కళ్యాణం మానవాళికి మార్గదర్శకం" అని అర్చకులు అన్నారు. ఈ కళ్యాణ మహోత్స వం గ్రామస్తులందరికూ పవిత్రమైన పర్వదినం అని, శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్స వాన్ని వీక్షి ంచి, తమ జీవితాలను పవిత్రం చేసుకోవాలని కోరారు.



# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడిగా జవాజి కుమార్(జెకె) నియామకం...

**జమ్మికుంట టౌన్ ప్రభాకర్;**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడి గా ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన జవాజి కుమార్ ని నియమించారు. రాష్ట్ర అధ్యక్షుడు ఒరుగంటి ఆనంద్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా కన్వీనర్ కనకం కుమార్ స్వామి చేతులమీదుగా నియమకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్, జిల్లా కన్వీనర్ కనకం కుమారస్వామి కి జేకే కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన అంతిమ లక్ష ్యంగా 14 సంవత్స రాలుగా నియోజకవర్గంలో ఉన్నటువంటి విద్యార్థులను చైతన్యవంతం చేసి ఉద్యమంలో ఉధృతంగా పాల్గొనేటట్లు చేయడం జరిగిందని, లాటి దెబ్బలకు తుపాకి తూటాలకు బెదరకుండా ధర్నా రాస్తారోకోలు వంట వార్పులు సాగరహారం మానవహారం ఇలాంటి ఎన్నో ఉద్యమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడినటువంటి ఉద్యమకారుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిన సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎలాగైతే ఉద్యమకారులందరినీ ఏకం చేసి కొట్లాడడం జరిగిందో రేపు వారికి వచ్చే సంక్షేమ ఫలాల కోసం వారి హక్కుల కోసం కూడా ప్రతి ఒక్కరుని కలుపుకొని పోయి పోరాటాలు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు దబ్బేట రాజు, ఎండి జానీ. కొమ్ము అశోక్, కంది దిలీప్ రెడ్డి, పుట్ట రాజు, ఒల్లాల శ్రీకాంత్, తుపాకుల సతీష్, జోడు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 53వ వార్షికోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కోలాటం, చెక్కభజన యోగచాప్, పిరమిడ్స్ డంబుల్స్, ఆసనాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ ( దిలీప్ ) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతటి చక్కటి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందదాయకమని ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని చిన్నపిల్లలతో పాఠశాల యాజమాన్యం ఎంతో చక్కగా రూపొందించిందని అన్నారు, పిల్లల తల్లిదండ్రులు కూడా కార్యక్రమాన్ని ఎంతో ఆనందదాయకంగా తిలకించారని అన్నారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సి లర్ ఒగ్గు రమేష్ ప్రధానవక్తగా అన్నదానం సుబ్రహ్మణ్యం శ్రీ సరస్వతీ విద్యాపీఠ ప్రాంత పాలక మండలి సభ్యులు పాల్గొని మార్గదర్శనం చేశారు. శ్రీ సరస్వతీ శిశు మందిలో చదువుతో పాటుగా సంస్కారము భారతీయ విలువలను నేర్పించడం జరుగుతుందనీ తెలిపారు. భారతీయ విలువలను చిన్నారులకు నేర్పించవలసినటువంటి ఆవశ్యకత ఎంతో ఉందనీ తెలిపారు. అదే పాఠశాలలో నేర్పించినటువంటి సంస్కారాలను ఇంటిదగ్గర పేరెంట్స్ కూడా వాటిని అనుసరించే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస రెడ్డి, తేల్ల రాజమోళి, ఆవాల రాజిరెడ్డి, ఆకుల రాజేందర్, పాకాల రవీందర్ రెడ్డి,



దాసరి రవీందర్, బుర్ర శివయ్య, దొంతుల రాజకుమార్, గర్రెపలి నిరూపారాణి, కేతిపెల్లి మాధవరెడ్డి, శీల జయప్రకాశ్, శ్రీమన్నారాయణ, పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ అచార్యులు, విద్యార్థిని విద్యార్థులు సుమారు అరువందల మంది తల్లితండ్రులు పాల్గొన్నారు.



# సీతారాముల కల్యానానికి..

**ప్రభుత్వ విప్ తరపున పట్టు వస్త్రాలు సమర్పణ .**

**వీణ వంక,ప్రభాత వార్త:**

ఇల్లందకుంట లో శుక్రవారం జరిగిన శ్రీ సీతా రాముల కల్యాణానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ బలమురి వెంకట్ నర్సి ంగరావు తరపున తమ నాయకుల తో వీణ వంక మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి సమర్పించారు.



# డంపింగ్ యార్డు రద్దు ప్రమాద తీవ్రతను సిఎం దృష్టికి తీసుకెళ్లండి

**-- మంత్రి పొన్నం ప్రభాకర్ కు అఖిలపక్షము వినతి....**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

డంపింగ్ యార్డు ఏర్పాటు వల్ల కలిగే నష్టాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి టెండర్ ప్రక్రియను రద్దు చేయాలని అఖిల పక్షం నేతలు బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. హుజురాబాద్ పట్టణ సమీపంలో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డు నిర్మాణాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎస్సా రెస్పీ కెనాల్ వద్ద శుక్రవారం మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మంత్రిని కలిసి విన్నవించిన వారిలో ఉన్నారు. కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల్లోని మున్సి పాలిటీ పరిధిలోని చెత్తను హుజురాబాద్ లో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డు కు తరలించడంతో విషపూరితమైన రసాయనాలు బయటకు వెలువడి ఈ ప్రాంతంలో వింత వ్యాధులు సోకి మనుషులు, జంతువులు, పశు పక్షాదుల



ప్రాణాలు హరించుకుపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం రద్దు చేసే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. హుజురాబాద్ ప్రాంతం నుండి ప్రతినిత్యం వహిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ లు గా గెలుపొంది మంత్రులుగా పదవుల్లో కొనసాగుతున్న బండి సంజయ్ కుమార్, ఈటల రాజేందర్, బల్మూరి వెంకట్, పాడి కౌశిక్ రెడ్డి, ఇనుగాల పెద్దిరెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు తదితర నేతలు నిరసనను, ఈ సమస్య తీవ్రతను సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రద్దు చేపించాలని కోరారు. మంత్రిని కలసిన వారిలో మున్సి పల్ చైర్ పర్స న్ సుహాసిని, అఖిల పక్షం నాయకులు పల్కల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, ప్రభాకర్, బండ శ్రీనివాస్, కటుకూరి మల్లారెడ్డి, నర్సి ంహారెడ్డి, వర్ధినేని రవీందర్ రావు, కొండల్ రెడ్డి, జనార్ధన్, సమ్మయ్య, బాబు తదితరులు ఉన్నారు.

**డంపింగ్ యార్డ్ రద్దుకై దీక్షా చేస్తున్న నాయకులకు ఎమ్మెల్యే సంఘీభావం**

శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డంపింగ్ యార్డ్ ఏర్పాట్లను నిరసిస్తూ ఐదో రోజు చేస్తున్న దీక్షా శిబిరం వద్దకు హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వచ్చి దీక్ష చేస్తున్న నాయకులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలకు జరిగే నష్టాన్ని గురువారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశానని అన్నారు. అసెంబ్లీ సమావేశాలు పూర్తయిన వెంటనే డంపింగ్ యార్డ్ ప్రభుత్వం వెనక్కి తీసుకునేంత వరకు అఖిలపక్షం నిర్వహించే ఏ కార్యక్రమంలోనైనా తాను పాలుపంచుకుంటానని, ప్రభుత్వంతో పోరాడుతానని అన్నారు. ప్రాజెక్టు రావడానికి తాను సంతకం పెట్టానని వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని, తన సంతకం ఉన్నట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని ఆయన స్పష్టం చేశారు. డంపింగ్ యార్డ్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో మీతో పాటు నేను కలిసి ఉంటానని, అందరం కలిసి సాధిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పి. ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, గుడిపాటి జైపాల్ రెడ్డి, బండ శ్రీనివాస్, ఎడవల్లి కొండల్ రెడ్డి, పోల్సా ని రామారావు, ఎడ్ల విజయ్ కుమార్, వర్ధినేని రవీందర్ రావు, వేల్పుల ప్రభాకర్, బెల్లి రాజయ్య, ఆరేపల్లి ఎల్లయ్య, గఫార్, డాక్టర్ శేఖర్, సురేందర్ రెడ్డి, సందెల వెంకన్న, తాళ్లపల్లి శ్రీనివాస్, చందుపట్ల జనార్ధన్, కొత్తూరి రమేష్, కొలిపాక శ్రీనివాస్, లక్ష్మణమూర్తి, హనుమంత రావు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో వింత పక్షి ప్రత్యక్షం...!

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణ శివారులోని కేసీ క్యాంప్ ప్రాంతంలో శుక్రవారం ఒక వింత పక్షి ప్రత్యక్షం కావడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మనిషి ముఖ వర్చస్సు ను పోలి ఉన్న ఈ పక్షిని చూడటానికి జనం తండోప తండాలుగా తరలివచ్చారు. కాకతీయ కెనాల్ బ్రిడ్జి పక్కన ఉన్న ఒక తోటలో ఈ వింత పక్షి కనిపించింది. అక్కడ ఉన్న కోతులు ఆ పక్షిని వెంబడించడంతో, అది తప్పించుకునే క్రమంలో సమీపంలోని ముళ్లపొదల్లో చిక్కుకుపోయింది. ఈ క్రమంలో ఆ పక్షికి తీవ్ర గాయాలయ్యాయి. ముళ్లపొదల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్న పక్షిని గమనించిన భాస్కర్ అనే వ్యక్తి, వెంటనే సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్‌కు సమాచారం అందించారు. వేణుగోపాల్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పక్షిని సురక్షితంగా బయటకు తీశారు. మానవతా దృక్పథంతో దానికి ప్రాథమిక చికిత్స అందించి, అనంతరం పశు వైద్యాధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి వద్దకు తీసుకెళ్లి మెరు గైన వైద్యం చేయించారు. పక్షి పరిస్థితి నిలకడగా ఉండటంతో, వేణుగోపాల్ ఈ విషయాన్ని అటవీశాఖ అధికారులకు చేరవేశారు. అధికారులు హుజురాబాద్ చేరుకుని పక్షిని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి సంరక్షణ కోసం దానిని కరీంనగర్‌లోని ....డీర్ పార్కు (జింకల పార్కు)....కు తరలించారు.

